ప్రజాశక్తి

సోమవారం 24 జూన్ 2024 | 8 పేజీలు



ఎన్‌టిఆర్



కృష్ణా



ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న బాధితులు





జగ్గయ్యపేటలో అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న మంత్రి సత్యకుమార్

అదుపులోకి రాని అతిసార

- మరో 9 మంది ఆస్పత్రికి
- బాధితులకు ఆరోగ్య మంత్రి సత్యకుమార్ పరామర్శ
- ఎఎన్ఎంలు, ఆశాలతో ఇంటింటి సర్వే



ప్రజాశక్తి-జగ్గయ్యపేట, వత్సవాయి

ఎన్‌టిఆర్ జిల్లాలో అతిసార వ్యాధి ఇంకా అదుపులోకి రాలేదు. బాధితులు పెరుగుతూనే ఉన్నారు. గత మూడు రోజుల్లోనే జగ్గయ్యపేట, వత్సవాయి మండలాల్లో 58 మంది అతిసార బారిన పడ్డారు. నలుగురు మృతిచెందారు. ఆదివారం తాజాగా జగ్గయ్యపేట, వత్సవాయిలో మండలాల్లో మరో తొమ్మిది మంది అతిసార బారిన పడ్డారు. బాధితులు జగ్గయ్యపేట ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఇప్పటివరకు జగ్గయ్యపేట నియోజకవర్గంలో అతిసార కేసులు 58 నమోదు కాగా వీటిలో 38 యాక్టివ్ కేసులు ఉన్నాయి. ఆదివారం ముగ్గురు డిశ్చార్జ్ అయ్యారు. మరొకరు విజయవాడ ఆంధ్ర ఆసుపత్రికి, మరో ఏడుగురిని విజయవాడకు రిఫర్ చేశారు. జగ్గయ్యపేట ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్‌యాదవ్, ఎంఎల్ఎ శ్రీరామ్ రాజగోపాల్ పరామర్శించారు. అతిసార బారిన పడటానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం జగ్గయ్యపేట సీతారాంపురంలో అతిసారకు గురైన బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. పద్మావతి నగర్ గల పంప్‌హౌస్‌ను అధికారులతో కలిసి పరిశీలించారు. వత్సవాయిలోని మక్కపేటలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని పరిశీలించి అతిసార నియంత్రణకు చేపట్టిన చర్యల గురించి ఆరా తీశారు.

... పూర్తి వార్త రెండో పేజీలో



మక్కపేటలో పారిశుధ్య పనులు



మాట్లాడుతున్న సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డివి కృష్ణ

టిడిపి ప్రజానుకూల పాలన సాగించాలి

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

ప్రజాశక్తి-విజయవాడ

రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం ప్రజానుకూల పాలన సాగించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు కోరారు. ఎన్‌టిఆర్ జిల్లా సిపిఎం కార్యకర్తలకు రాజకీయ శిక్షణా తరగతులు విజయవాడ ఎంబి విజ్ఞాన కేంద్రంలో రెండు రోజుల పాటు జరిగాయి. చివరి రోజు ఆదివారం జరిగిన కార్యక్రమంలో శ్రీనివాసరావు మాట్లాడుతూ కొత్త ప్రభుత్వం తన హామీలు నెరవేర్చడానికి, వారు అనుసరించే ప్రజా అనుకూల విధానాలకు సిపిఎం మద్దతు ఇస్తుందన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంలోనూ, మూడోసారి మోడీ అధికారంలోకి రావడంలోనూ టిడిపి తోడ్పాటు అందించడం పట్ల విచారం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో బలహీనమైన స్థానంలో ఉన్న బిజెపికి ఊపిరిపోసిన ఘనత టిడిపిదేనని చెప్పారు. మతోన్మాద బిజెపి వ్యతిరేక పోరాటాన్ని కొనసాగించాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి నూతన ప్రభుత్వం చర్యలు (మిగతా 2లో)

జలాశయాల్లో నీటి మట్టం ఆందోళనాకరం

- వెంటాడుతున్న వర్షాభావ పరిస్థితులు
- మందకొడిగా వ్యవసాయ పనులు ప్రారంభం
- విజయవాడ ఎస్ఇ ప్రసాద్‌బాబు





ప్రజాశక్తి-విజయవాడ

వాతావరణ శాఖ తెలిపిన దాని ప్రకారం నైరుతీ రుతుపవనాలు సజావుగా ఉన్నట్లయితే ఈ నాటికి జోరుగా వర్షాలు కురుస్తూ రైతులు వ్యవసాయ పనుల్లో ఉండేవారని, ప్రస్తుతం దానికి భిన్నంగా మండిపోతున్న ఎండలు, వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా వ్యవసాయానికి, నీటి పారుదలకు ఇబ్బందిగానే ఉండవచ్చని విజయవాడ ఇరిగేషన్ సర్కిల్ పర్యవేక్షక ఇంజినీర్ (ఎస్ఇ) టిజెహెచ్ ప్రసాద్‌బాబు పేర్కొన్నారు. ఈ సారి రుతుపవనాలు రాష్ట్రానికి త్వరగా వస్తున్నాయని, అదే క్రమంలో వర్షాలు కూడా ఎక్కువగా ఉంటాయని వాతావరణ శాఖ తెలపడంతో ఎంతో సంతోషించామని, గడిచిన 20 రోజుల కాలంలో ఒక్క గట్టి వర్షం కూడా పడలేదన్నారు. దీని వల్ల అటు గోదావరి, ఇటు కృష్ణా పరివాహక ప్రాంతాల్లో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయని, వీటి పరిధిలోని జలాశయాలు నిండుకున్నాయని చెప్పారు. ఇప్పటి పరిస్థితులను, గతేడాదితో పోల్చుకుంటే సాధారణ వర్షపాతం కన్నా 60 శాతం తక్కువ చూపిస్తుందని పేర్కొన్నారు. ప్రస్తుతం నెలకొన్న వర్షాభావ పరిస్థితుల్లో కృష్ణాడెల్టాలో ఖరీఫ్ సాగు, దాని పరిస్థితులపై ఎస్ఇ ప్రసాద్‌బాబు 'ప్రజాశక్తి'కి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు.

ప్రశ్న: కృష్ణా డెల్టాలో సాగునీటి వ్యవస్థ ఎలా ఉంది?

ప్రస్తుతం నెలకొన్న వర్షాభావ పరిస్థితుల్లో డెల్టాలో సాగునీటి పరిస్థితి కొంత ఇబ్బందిగానే ఉంది. సాధారణంగా ప్రతి ఏటా ఇదే సమయానికి అడపాదడపా వర్షాలు కురుస్తూ వ్యవసాయ సీజన్ ప్రారంభమయ్యేది. ప్రస్తుతం వర్షాలు లేవు. ఈ రెండు, మూడు వారాల్లో చాలా తక్కువ వర్షపాతం నమోదైంది. ఒక మాదిరి కురిసిన ఒకటి, రెండు వర్షాలకు డెల్టాలో అక్కడక్కడ రైతులు పొలం పనుల్లో ఉన్నారు. బాగా వర్షాలు కురిస్తే నీటి పారుదల రంగానికి నేడు ఈ పరిస్థితి ఎదురయ్యేది కాదు. రైతులు కూడా ముమ్మరంగా వ్యవసాయ పనుల్లో ఉండేవారు. ఎదురవుతున్న వర్షాభావ పరిస్థితుల్లో వ్యవసాయ సీజన్ కొంత కష్టంగానే ఉందని చెప్పక తప్పదు.

ప్రశ్న: జూన్ ముగుస్తున్నా కాలువలకు నీరు ఎందుకు విడుదల చేయలేకపోయారు?

నైరుతీ రుతుపవనాలు ఈ నెల మొదటి వారంలో రాష్ట్రంలోకి ప్రవేశించినప్పటికీ వర్షాభావ పరిస్థితులు వెంటాడుతూనే ఉన్నాయి. కృష్ణా, గోదావరి పరివాహక ప్రాంతాల్లో బలమైన వర్షాలు (మిగతా 2లో)

మొదటిపేజీ తరువాయి

టిడిపి ప్రజానుకూల పాలన సాగించాలి

చేపట్టాలని కోరారు. ఎన్‌టిఆర్ జిల్లాలో అనేక సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిపై వైసిపి ప్రభుత్వం చిన్నచూపు చూసిందని చెప్పారు. అలాగే అంగన్‌వాడీలు, ఆశాలు సమస్యల పరిష్కారానికి అనేక పోరాటాలు చేసినా పట్టించుకోలేదన్నారు. ఎ.కొండూరు మండలంలో కిడ్నీసమస్య తీవ్రంగా ఉన్నా పట్టించుకోలేదన్నారు. ఎన్నికల సమయంలో రక్షిత మంచినీటి సరఫరా నిలిపివేశారని, వెంటనే పునరుద్ధరించాలని కోరారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన రైతులకు, బాధితులకు ఎటువంటి నష్టపరిహారమూ ఇవ్వలేదన్నారు. గత ప్రభుత్వ హయాంలో అమ్మిన ధాన్యం బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. టిడిపి ప్రభుత్వమైనా ఈ సమస్యల పరిష్కారానికి పూనుకోవాలని కోరారు. అన్ని పంటల రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని, జిల్లాలో అతిసార విజంభన పెరిగిందని అరికట్టేందుకు తక్షణమే చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు దోనేపూడి కాశీనాథ్, కె.శ్రీదేవి, పి.వి.ఆంజనేయులు, ఎన్.సి.హెచ్.శ్రీనివాసు, బి.సత్యబాబు, ఎం.ఎస్.ప్రసాద్, కోటా కల్యాణ్ పాల్గొన్నారు.

జలాశయాల్లో నీటి మట్టం ఆందోళనాకరం

పడలేదు. దీని వల్ల పలు జలాశయాల్లో నీటి సామర్ధ్యం అతి తక్కువుగా ఉంది. ఖరీఫ్ సీజన్‌లో కృష్ణాడెల్టా ఆయకట్టు పరిధిలోని రైతుల వ్యవసాయ పనులకు గతేడాది జూన్ 7వ తేదీన ప్రకాశం బ్యారేజీ వద్ద కెనాల్స్‌కు నీటిని విడుదల చేశాం. కానీ ఈ ఏడాది 22వ తేదీ వచ్చింది. అయినా కెనాల్స్‌కు నీటిని విడుదల చేయలేదు. ఇప్పుడున్న పరిస్థితుల్లో కాలువలకు నీటిని ఎప్పుడు విడుదల చేస్తామో చెప్పలేని పరిస్థితిలో ఉన్నాం.

ప్రశ్న: పులిచింతల, పట్టిసీమ సామర్ధ్యం పరిస్థితిని వివరించగలరు?

ఇప్పుడున్న నీటి నిల్వలను పరిశీలిస్తే పరిస్థితి చాలా ఆందోళనకరంగా ఉంది. పులిచింతల, పట్టిసీమ కృష్ణాడెల్టా ఆయకట్టుకు ప్రధాన నీటి వనరు. కానీ ఈ రెండు ఏరియాల నుంచి వచ్చే నీరు చాలా తక్కువుగా ఉంది. పోలవరం ప్రాజెక్టు పరిధిలోని పట్టిసీమ సామర్ధ్యం 8,500 క్యూసెక్కులు. అయితే దీని పరిమితి 14 మీటర్ల లెవల్ నీరు దాటితేనే పంపింగ్ చేసి కెనాల్స్ ద్వారా ప్రకాశం బ్యారేజీ గోదావరి నీటిని తరలించడానికి వీలుంటుంది. కానీ ప్రస్తుతం 13.28 మీటర్ల లెవల్ మాత్రమే ఉంది. నీటి లెవల్ పెరగాలంటే గోదావరి ఎగువ ప్రాంతంలో వర్షాలు ముమ్మరంగా కురిసి, వరదలు వస్తేనే తప్ప మరొక మార్గం లేదు. ప్రస్తుతం పులిచింతల వద్ద 0.389 టిఎంసిల నీరు ఉంది. గతేడాది ఇదే సమయానికి 14 టిఎంసిల నీరు ఉండటం గమనార్హం. పులిచింతల నుంచి ప్రకాశం బ్యారేజీకి 13 వేల క్యూసెక్కుల నీటి ప్రవాహం ఉంటేనే కాలువలకు నీటిని విడుదల చేయడానికి వీలుంటుంది. కానీ ప్రస్తుతం ఆ పరిస్థితి కనిపించడం లేదు. పట్టిసీమ నుంచి 8,500 క్యూసెక్కులు, మరో 3,500 క్యూసెక్కుల నీరు పులిచింతల నుంచి ప్రకాశం బ్యారేజీకి వస్తేనే తప్ప నారుమళ్లకు నీటిని అందించే అవకాశం ఉంటుంది. కానీ ఎగువ ప్రాంతం నుంచి అందుతున్న సమాచారం ప్రకారం ఆ పరిస్థితి ఉండటం లేదు.

ప్రశ్న: ప్రస్తుతం ప్రకాశం బ్యారేజీ నీటి మట్టం ఎంత ఉంది?

ప్రస్తుతం ప్రకాశం బ్యారేజీ వద్ద 8.2 అడుగుల నీటి మట్టం ఉంది. సాధారణంగా దీని సామర్ధ్యం 12 అడుగులు ఉండాలి. 3.70 టిఎంసిలకు కేవలం 2.1 టిఎంసి మాత్రమే బ్యారేజీ దగ్గర నీటి మట్టం ఉంది.

ప్రశ్న: ఆయా ఛానల్స్ కింద ఎంత ఆయకట్టు భూమి ఉంది?

కృష్ణా, వెస్ట్రన్ (పశ్చిమ), ఈస్ట్ (తూర్పు) ఛానల్స్ కింద 13.35 లక్షల ఎకరాల ఆయకట్టు ఉంది. తూర్పు డెల్టా పరిధిలో ఎన్‌టిఆర్, కృష్ణా, ఏలూరు జిల్లాల పరిధిలోను, అలాగే పశ్చిమ డెల్టా కింద గుంటూరు, బాపట్ల, ప్రకాశం జిల్లాల పరిధిలోని భూములకు సాగునీటిని అందించాల్సి ఉంటుంది. అలాగే 37 వేల ఎకరాలకు గుంటూరు ఛానల్ ద్వారా నీటిని అందించాలి.

ప్రశ్న: నీరు పుష్కలంగా లేకపోతే ప్రత్యామ్నాయ మార్గం ఏమైనా ఉంటుందా?

మరో ప్రత్యామ్నాయ మార్గం లేదు. కాకపోతే ఆయా జిల్లాల పరిధిలో ఆయకట్టును తగ్గించుకోవడమే ప్రత్యామ్నాయ మార్గం. అయితే ఇంకొన్ని రోజులు వర్షాల కోసం ఎదురుచూడక తప్పదు.

అదుపులోకి రాని అతిసార

- మరో 9 మంది ఆస్పత్రికి
- బాధితులకు ఆరోగ్య మంత్రి సత్యకుమార్ పరామర్శ
- ఎఎన్ఎంలు, ఆశాలతో ఇంటింటి సర్వే

ప్రజాశక్తి-జగ్గయ్యపేట, వత్సవాయి

జగ్గయ్యపేట, వత్సవాయి మండలాల్లో ఆదివారం మరో తొమ్మిది మంది అతిసార లక్షణాలతో జగ్గయ్యపేట ప్రభుత్వాసుపత్రిలో చేరారు. వీరిలో జగ్గయ్యపేటకు చెందిన సాత్విక్, ఎం.నాగేశ్వరరావు, కె.ధనుష్, వి.నర్సమ్మ, ఆర్.వేణుగోపాల్‌రెడ్డి, ఆర్.అన్నపూర్ణరెడ్డి, జాన్‌బాషా, వత్సవాయి దేశపాలెంకు చెందిన పి.ఉదయభాస్కర్, సూర్యాపేట జిల్లా దొండపాడుకు చెందిన భవానీ ఉన్నారు. ఇప్పటివరకు జగ్గయ్యపేట నియోజకవర్గంలో డయేరియా కేసులు 58 కేసులు నమోదు అయ్యాయని, వీటిలో 38 యాక్టివ్ కేసులు ఉన్నాయని డిఎంహెచ్‌ఒ సుహాసిని తెలిపారు. జగ్గయ్యపేట ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, స్థానిక ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్‌తో కలిసి పరామర్శించారు. అతిసార బారిన పడటానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం సీతారాంపురంలో డయేరియాకు గురైన బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. పద్మావతి నగర్‌లోని పంప్‌హౌస్‌ను అధికారులతో కలిసి పరిశీలించారు. అలాగే వత్సవాయిలోని మంగొల్లు, మక్కపేట గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 23 గ్రామాల్లో 168 కేసులు కాకినాడ, గుంటూరు, ఎన్టీఆర్ జిల్లాలోని జగ్గయ్యపేట నియోజకవర్గంలో నమోదైనట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 30 వేల నీటి పరీక్షలు చేస్తే వాటిలో 217 ప్రాంతాల్లో మాత్రమే నీటి కాలుష్యం అయినట్లు ఆ పరీక్షల్లో నిర్ధారణ అయ్యిందన్నారు. జగ్గయ్యపేటలో 58 కేసులు ఇప్పటివరకు నమోదయ్యాయని, 14 మంది డిశ్చార్జ్ అయ్యారని తెలిపారు. మిగిలిన వారు జగ్గయ్యపేట పట్టణంతో పాటు వివిధ ప్రాంతాల్లో గల హాస్పిటల్లో చికిత్స పొందుతున్నట్లు తెలిపారు. వాంతులు, విరేచనాలతో ఆసుపత్రికి వచ్చిన వారికి సరైన వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు. జగ్గయ్యపేట నియోజకవర్గంలోని షేర్ మహమ్మద్‌పేట, మక్కపేట తదితర ప్రాంతాల్లో డయేరియాకు కలుషిత నీరే కారణమన్నారు. అనేక సంవత్సరాలుగా ట్యాంకులను సక్రమంగా శుభ్రం చేయకపోవడం, నీటి సరఫరాకు ఉపయోగించే పైపులు డ్రెయినేజీ పక్కనే ఉండటం తద్వారా నీరు కలుషితమైనట్లు గుర్తించామన్నారు. గ్రామ పంచాయతీలలో 15వ ఆర్థిక సంఘం నిధులు పక్కదారి పట్టడం వల్ల ఈ దుస్థితి దాపురించిందని ఈ పాపం గత ప్రభుత్వానిదే అన్నారు. ఆ నిధులు ఇతర రంగాలకు తరలించడం వల్ల గ్రామపంచాయతీలు నిర్వీర్యం అయ్యాయని, గ్రామపంచాయతీలలో పారిశుధ్య కార్మికులకు ఏడు, ఎనిమిది నెలలుగా జీతాలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. నీటి సరఫరాకు అనుబంధ శాఖలైన గ్రామపంచాయతీ, మున్సిపాలిటీ శాఖలతో సమన్వయం చేసుకుంటూ సక్రమమైన పద్ధతిలో నీటి సరఫరా చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా హెల్త్ ప్రిన్సిపల్ సెక్రెటరీ అన్ని జిల్లా కలెక్టర్లతో రివ్యూ సమావేశం నిర్వహించడం జరిగిందని, అంతేకాకుండా అన్ని జిల్లాల డిహెచ్ఎంఒలకు సైతం సమావేశం ఏర్పాటు చేసి డయేరియాపై అప్రమత్తం చేసినట్లు తెలిపారు. ప్రస్తుత వర్షాకాలం దృష్ట్యా డయేరియా సంభవించడంతో రాష్ట్రవ్యాప్తంగా ఎఎన్ఎంలు, ఆశ వర్కర్లు ఇంటింటికి తిరిగి సర్వే చేయడంతో పాటు డయేరియా పట్ల ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ప్రజలు డయేరియాతో అవగాహన కలిగి ఉంటంతో పాటు ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. తమ ఆరోగ్య శాఖ ప్రతి బుధవారం గ్రామీణ ప్రాంతంలో నీటి సరఫరా అయ్యే చోట బయోలాజికల్ పరీక్షలు నిర్వహించటం జరుగుతుందన్నారు. అనంతరం జగ్గయ్యపేట పట్టణ మున్సిపాలిటీలో వివిధ శాఖల అధికారులతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. అధికారులు సమన్వయంతో పనిచేసి డయేరియా కేసులు లేకుండా చూడాలని, అలసత్వం వహించే అధికారులపై తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ సంపత్ కుమార్, ఏపీ హెల్త్ ప్రిన్సిపల్ సెక్రటరీ కృష్ణబాబు, డిహెచ్ఎంఒ సుహాసిని, డిప్యూటీ డిఎంహెచ్ఒ డాక్టర్ హిందూమతి, జిల్లా హెచ్ఐవి లెప్రసీ టీబీ జిల్లా అధికారి డాక్టర్ ఉషారాణి, డిపిఎంఎసిఒ డాక్టర్ పి నవీన్, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, మున్సిపల్ కమిషనర్ నాగమల్లేశ్వరరావు పాల్గొన్నారు.



వత్సవాయిలో బాధితులను పరామర్శిస్తున్న మంత్రి



వత్సవాయి మండలంలో మక్కపేట, చిట్యాల, డబ్బాకుపల్లి, కాకరవాయి, దేశపాలెం, మంగొల్లు తదితర గ్రామాల్లో ప్రజలు అతిసార బారినపడి జగ్గయ్యపేట, విజయవాడ ప్రభుత్వాసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ప్రభుత్వ వైద్యశాలలో 24 గంటలు వైద్య సదుపాయం అందిస్తున్నట్లు అధికారులు తెలుపుతున్నారు. అంతేకాకుండా గ్రామాల్లో అధికారులు పర్యటించి ప్రజల నుండి వివరాలు సేకరిస్తున్నారు. మక్కపేట గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గత రెండు రోజుల నుండి వైద్యశిబిరాన్ని నిర్వహిస్తున్నారు. భీమవరం వైద్యాధికారి బాధితులకు వైద్య సేవలు అందిస్తున్నారు. మక్కపేట గ్రామ సర్పంచ్ మల్లెల శివ గ్రామంలో పారిశుధ్య పనులపై దృష్టి పెట్టారు. బ్లీచింగ్ చల్లిస్తున్నారు. డ్రైనేజీలను శుభ్రం చేయిస్తున్నారు. మండలంలో రెండు రోజుల పాటు చికెన్ షాపులు టీ స్టాల్‌లు, హోటళ్లు బంద్ చేపట్టారు. గ్రామాల్లో మైక్ ప్రచారం నిర్వహిస్తున్నారు.



జగ్గయ్యపేటలో వాటర్ పంప్ హౌస్‌ను పరిశీలిస్తున్న మంత్రి

నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

ప్రజాశక్తి-విజయవాడ: ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ఈ నెల 24వ తేదీ నుంచి ప్రారంభిస్తున్నట్లు నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. ప్రతి సోమవారం ఉదయం పది గంటలకు విజయవాడ నగరపాలక సంస్థ, జోనల్ కార్యాలయాల్లో జరిగే ఈ కార్యక్రమంలో ప్రజలు తమ సమస్యలను తెలియజేయవచ్చని పేర్కొన్నారు.


'అక్రమ నిర్మాణాల కూల్చివేత సబబే'

ప్రజాశక్తి-తాడేపల్లి: వైసిపి కేంద్ర కార్యాలయాన్ని కూల్చడం సబబేనని టిడిపి సీనియర్ నాయకులు జంగాల సాంబశివరావు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. వైసిపి నాయకులు చెప్పినట్లు ఇది కక్ష సాధింపు కాదన్నారు. అమరావతి మాస్టర్ ప్లాన్ మార్చొద్దని కోర్టు స్టే ఇచ్చినా మాస్టర్ ప్లాన్‌లో ఫ్లైవోవర్ చూపిన ప్రాంతంలో ఎటువంటి అనుమతులూ లేకుండా పార్టీ కార్యాలయం ఎలా కడతారని ప్రశ్నించారు.

కంప్యూటర్ శిక్షణ ప్రారంభం

ప్రజాశక్తి-తాడేపల్లి

నేడు ఉన్న స్పీడ్ యుగంలో టెక్నాలజీ మారిన పరిస్థితుల్లో కంప్యూటర్ శిక్షణ అవసరమని కుంచనపల్లి అరవింద హైస్కూల్ ప్రిన్సిపల్ బి.ఇంద్రాణి అన్నారు. ఆదివారం మేకా అమరారెడ్డి భవన్‌లో మోటూరు ఉదయం ట్రస్టు పేరుతో ఐద్వా ఆధ్వర్యంలో కంప్యూటర్ శిక్షణా కేంద్రాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. కంప్యూటర్ కోర్సుల్లో ముఖ్యంగా డేటా ఎంట్రీ ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకుందని చెప్పారు. పెద్ద వ్యాపార సంస్థలతో పాటు విద్యాసంస్థల్లో కూడా డేటా ఎంట్రీ ఆపరేటర్లు పెద్దఎత్తున అవసరముందని చెప్పారు. ప్రాథమిక అవగాహనతో పాటు ఏయే కోర్సుల్లో మనకు మక్కువ ఉందో వాటిని తెలుసుకుని రాణించాలని ఆకాంక్షించారు. నిత్య జీవితంలో కంప్యూటర్ ఒక భాగం అయినందున దాన్ని విడదీసి చూడలేమన్నారు. కార్యక్రమంలో ఐద్వా నాయకులు డి.శ్రీనివాసకుమారి, పట్టణ కార్యదర్శి డి.విజయలక్ష్మి, నాయకులు కె.మేరి, ఎం.లీలమ్మ, సిహెచ్.వెంకటరత్నం, విశ్రాంత ఉద్యోగులు పి.గాంధీ, వై.మల్లారెడ్డి, ఆర్.కోటేశ్వరరావు, శిక్షణ నిర్వాహకులు పాల్గొన్నారు.



NOTICE

In the Hon'ble Court of the XV Addl. District judge cum Motor accidents claims Tribunal at NUZVID

M.V.O.P No: 61/2021

Between:-
Valle John Sundari and 3 others ....Petitioners
And
Aynul Haque, and two others. ....Respondents

To,
R2: మైనేని సునీత, భర్త : దుర్గా ప్రసాద్, మేజర్ ఓనర్ ఆఫ్ లారీ నెం: A.P 16 TG 4020, డోర్ నెం: 9-49, పెద్దగుడి సెంటర్, హైస్కూలు దగ్గర, పెనమలూరు విలేజ్ మరియు మండలం, కృష్ణాజిల్లా .....2వ రెస్పాండెంట్

పై నెంబరు కేసు లో 2వ రెస్పాండెంట్స్ అయిన మీకు పలు మార్లు నోటీసు పంపినను చేరుటలేదు, కావున మీ హాజరు నిమిత్తం శ్రీ కోర్టు లో ది.09-07-2024 వాయిదా ఉన్నాది. కావున మీరు వ్యక్తిగతముగా గానీ, లేదా మీ లాయరు గారి ద్వారా గానీ సదరు తేదీన ఉదయం 10.30ని.లకు పై కోర్టులో హాజరై మీ అక్షేపణలు తెలుపుకోవలెను. లేని యెడల పరోక్షంగా తీర్మానించబడును.
(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది 09-07-2024
ఇట్లు:- టి. ఉమా మహేశ్వరరావు
పిటీషనర్స్ తరపున న్యాయవాది, నూజివీడు.
Ph: 9849058922

అక్రమ నిర్మాణాలు నిలుపుదల

ప్రజాశక్తి-గన్నవరం గన్నవరం విమానాశ్రయం ఎదురుగా, లెపర్సీ కాలనీ పక్కనే ఉన్న కోట్ల విలువచేసే ప్రభుత్వభూమిలో కొనసాగుతున్న ఆక్రమణలు, అక్రమ కట్టడాలను ఆదివారం రెవెన్యూ అధికారులు నిలుపుదల చేయించారు. గన్నవరం తాహసిల్దార్ పావన్ కుమార్ ఆదేశాల మేరకు వీఆర్వో జీవన్ సంబంధిత వ్యక్తులను కలిసి పనులు ఆపించారు. గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ దీనిపై సీరియస్ గా తీసుకోవాలని రెవెన్యూ అధికారులకు చెప్పారు. దీనికి సంబంధించి వివరాల్లోకి వెళితే..విమానాశ్రయం ఎదురుగా లేప్రసి కాలనీ పక్కనే ఉన్న 11ఎకరాల భూమిని 1936 వ సంవత్సరం జమీందారులు ప్రభుత్వానికి దానంగా ఇచ్చారు. దాన్లో ఎకరం భూమి జాతీయరహదారి పోగా, 30సెంట్లు లెప్రసీ కాలానికి కేటాయించారు. మిగిలిన భూమిని లెప్రసీ వైద్యశాలకు కేటాయించారు. అందులో ఒక ఎకరంలో ఆసుపత్రి కట్టగా మిగిలిన భూమి ఖాళీగా ఉంది. ఖాళీ భూమిపై కొందరు వ్యక్తులు కన్నేశారు. నాలుగేళ్ల క్రితం ఈభూమిని ఆక్రమించేందుకు ప్రజాప్రతినిధుల అండతో కొందరు ప్రయత్నించగా లెప్రసీ కాలనీవాసులు అడ్డుకున్నారు. దీంతో ఆక్రమణలు నిలిచిపోయాయి. అయితే కొంతమంది అక్రమ డాక్యుమెంట్లు సష్టించారని చెబుతున్నారు. అందులో భాగంగానే ప్రస్తుతం ఎన్నికల కౌంటింగ్ పూర్తయిన రెండవరోజు నుంచి సదరు భూమిలో విజయవాడ కు చెందిన ఓ వ్యక్తి ఈ భూమి తనదని నిర్మాణాలు మొదలెట్టారు. ప్రభుత్వభూమిలో నిర్మాణాలను అడ్డుకోవాల్సిన రెవెన్యూ అధికారులు చోద్యం చూస్తూ ఉండిపోయారు. ఈ విషయంపై స్థానికులు రెవెన్యూ అధికారులకు లిఖితపూర్వక ఫిర్యాదు చేసినా స్పందనలేకపోవటంతో పాత్రికేయులు సమస్యను ఎమ్మెల్యే యార్లగడ్డ దష్టికి తీసుకువెళ్లారు. వెంటనే స్పందించిన ఆయన గన్నవరం తహసీల్దార్ కు ఫోన్ చేసి ఆక్రమణలను అడ్డుకుని, నిర్మాణ పనులు ఆపాలని ఆదేశించారు. ఈభూమికి సంబంధించిన రికార్డులన్నీ వెలికి తీయాలని, ప్రభుత్వభూములు అన్యాక్రాంతం కుండా చూడాలని అధికారులకు సూచించారు. వెంటనే స్పందించిన తహసీల్దార్ నిర్మాణ పనులు నిలిపివేయించాలని కేసరపల్లి విఆర్వో కు ఆదేశించగా విఆర్వో నిర్మాణాలను నిలిపి వేయించారు. కాగా గత ప్రభుత్వంలో రెవెన్యూ ఉన్నతాధికారుల ద్వారా సదరు భూమికి సంబంధించి రికార్డులు టాంపరింగ్ చేసినట్లు ఆరోపణలు వినవస్తున్నాయి. గన్నవరం తహసీల్దార్ పవన్ ను వివరణ కోరగా ఎమ్మెల్యే వెంకట్రావ్ ఆదేశాల మేరకు సదరు భూమిలో నిర్మాణ పనులు నిలిపి వేయించామని, ప్రభుత్వ రికార్డులు పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామన్నారు.



అక్రమ నిర్మాణాలు నిలుపుదల చేసిన దృశ్యం

ఉరేసుకుని యువకుడు మృతి

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : మండలంలోని దేవరపల్లి గ్రామంలో ఉరి వేసుకుని యువకుడు మతి చెందిన ఘటన ఆదివారం చోటు చేసుకుంది. ఎస్సై విశ్వనాధ్ తెలిపిన వివరాలు ప్రకారం పాత వైఎస్ఆర్ కాలనీలో నివాసం ఉంటున్న ఈడే నాగలక్ష్మి పెద్ద కుమారుడు ఈడే లోకేష్ (21) ద ం ం ల వా ట్ల క ం బానిసయ్యాడు. అతడి తల్లిని వ్యసనాలకుగాను డబ్బులు ఇవ్వమని శనివారం రాత్రి అడగగా ఆమె డబ్బులు ఇవ్వకుండా వ్యసనాలు మానుకోమని చెప్పేసరికి, మనస్థాపం చెంది క్షనికావేశంలో ఆదివారం తెల్లవారుజామున ఇంటిలో ఫ్యానుకు ఉరివేసుకుని చనిపోయాడు. మతిని తల్లి ఈడే నాగలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు.



మృతిచెందిన ఈడే లోకేష్

నేడు 'మీకోసం' ప్రారంభం

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : ఈనెల 24వ తేదీ సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉదయం 10:30 గంటల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (మీకోసం) (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరిస్తామని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని డివిజన్, మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (మీకోసం) కార్యక్రమం జరుగుతుందని, ప్రజలు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

జిఒ117 రద్దు చేయాలి

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : 117 జీ.ఓ వల్ల ప్రభుత్వ విద్యా వ్యవస్థ తిరోగమనం దిశగా వెళ్తుందని ఎపిటిఎఫ్ నాయకులు అన్నారు. మచిలీపట్నంలోని శ్రీవెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో ఏపీటీఎఫ్ కృష్ణాజిల్లా శాఖ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన జిల్లా అధ్యక్షులు కె.శేషగిరి మాట్లాడుతూ 117 జీ.ఓ వల్ల ప్రభుత్వ విద్యా వ్యవస్థ తిరోగమనం దిశగా వెళ్తుందన్నారు. ఈ జీ.ఓ వల్ల విద్యార్థులు పాఠశాలకు దూరం అవుతున్నారని నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం ఈ జీ.ఓ ను రద్దుచేయాలని డిమాండ్ చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి బి.లంకేష్ మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావాల్సిన ఆర్ధిక బకాయిలు చెల్లించాలని కోరారు.రాష్ట్ర కార్యదర్శి తమ్ము నాగరాజు మాట్లాడుతూ విద్యార్థులందరికీ పూర్తిస్థాయిలో పాఠ్యపుస్తకాలు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర మాజీ సంఘ అధ్యక్షులు జి.సత్యనారాయణ మాట్లాడుతూ ఈ సంవత్సరం జరిగే ఏపీటీఎఫ్ 80 వసంతాల వేడుకలను జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యవర్గ సమావేశంలో జిల్లా గౌరవ అధ్యక్షులు నడకుదిటి రామ బ్రహ్మం,జిల్లా అసోసియేట్ అధ్యక్షులు కె.శ్రీనివాసరావు,జిల్లా ఉపాధ్యక్షులు వి.శివరామ కష్ణ,జిల్లా అదనపు కార్యదర్శి టి.రేణుకా రావు, జిల్లా కార్యదర్శులు ఎన్. సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కైతేపల్లి దాసు ఎన్నిక

ప్రజాశక్తి-చల్లపల్లి : చల్లపల్లి మండలం నారాయణ నగర్ ఎంపీపీ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పని చేస్తున్న జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కైతేపల్లి దాసు తెలుగునాడు ఉపాధ్యాయ సంఘానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికయ్యారు. ఆదివారం మంగళగిరి జాతీయ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

అభివృద్ధిలో భాగస్వాములు కావాలి : వెనిగండ్ల

ప్రజాశక్తి - గుడివాడ : గుడివాడ అభివద్ధిలో స్వచ్ఛంద సేవా సంస్థలు సైతం భాగస్వాములు కావాలని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. ఆదివారం గుడివాడ కన్యకా పరమేశ్వరి ఆలయంలో మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ 2024-25 సంవత్సరానికిగాను నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మానవత స్వచ్ఛంద సేవ సంస్థ ద్వారా అందిస్తున్న సేవా కార్యక్రమాలను ఎమ్మెల్యే రాము అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ స్వచ్ఛంద సేవ సంస్థలు సేవా కార్యక్రమాలతో పాటు గుడివాడను పరిశుభ్రంగా ఉంచుకునేందుకు సైతం తమ సమయాన్ని కేటాయించాలని కోరారు. ఇతర పట్టణాలతో పోలిస్తే గుడివాడలో అపరిశుభ్రత ఎక్కువగా తనకు కనబడుతుందని ఇటువంటి దుస్థితి నుండి గుడివాడను బాగు చేసుకొనేందుకు ప్రతి ఒక్కరం నడుంబిగించి, వారంలో ఒకరోజు ఐ లవ్ గుడివాడ పేరుతో మన పట్టణాన్ని మనమే శుభ్రం చేసుకుందాం అంటూ పిలుపునిచ్చారు. అవసరమైతే గుడివాడ నియోజకవర్గంలో ఉన్న అన్ని సేవా సంస్థల ఆధ్వర్యంలో ఒక సమావేశం ఏర్పాటు చేసి ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకు వెళ్లేందుకు ప్రతి ఒక్కరం కషి చేద్దామన్నారు. అనంతరం మానవత స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం జరగగా ఈ కార్యక్రమంలో భాగంగా కొంతమంది సేవ మూర్తులు మానవత స్వచ్ఛంద సేవా సంస్థ సేవా కార్యక్రమాలకు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో మానవత స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు దండమూడి జయలక్ష్మి, కష్ణా జిల్లా చైర్మన్ మారు బోయిన కోటేశ్వరరావు, ఉమ్మడి కష్ణా జిల్లా అధ్యక్షులు పొట్లూరి వీర శేషగిరిరావు, కన్యకా పరమేశ్వరి దేవస్థాన చైర్మన్ జవ్వాజి గంగరాజు, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

ఇంజనీరింగ్ విద్యార్థులకు సర్టిఫికెట్ల అందజేత



సర్టిఫికెట్లు అందిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : స్థానిక శేషాద్రిరావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాలలో ఆదివారం, ఇంజనీరింగ్ విద్యను పూర్తి చేసిన విద్యార్థినీ విద్యార్థులకు ప్రొవిజనల్ సర్టిఫికెట్లు అందజేశారు. ఇంజనీరింగ్ విద్యార్థులను పట్టభద్రులుగా ధవీకరించే ఈ కార్యక్రమంలో సివిల్,ఈ ఈ ఈ,మెకానికల్, ఈసీఈ, సిఎస్ఈ, ఐటి, ఏఐడిఎస్, ఐ ఒటి విభాగాలకు సంబంధించిన ఉత్తీర్ణులైన విద్యార్థినీ విద్యార్థు, విభాగాధిపతులు అధ్యాపకుల సమక్షంలో ధ్రువీకరణ పత్రాలు అందుకోవటం పట్ల ఆనంద హర్షాలను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.బి.కరుణ కుమార్ మాట్లాడుతూ 1,155 మంది విద్యార్థులు పట్టభద్రులయ్యారని తెలిపారు. కళాశాలకు 58 కంపెనీలు విద్యార్థులకు ఉద్యోగావకాశాలు ఇవ్వడానికి వచ్చాయని, విద్యార్థినీ విద్యార్థులు 872 ప్లేస్మెంట్స్ సాధించారని తెలి పారు. పట్టభద్రత సాధించిన తరువాత కూడా ఒక సంవ త్సరం పాటు ఉపాధి కల్పనావకాశాలను కళాశాల కల్పిస్తుందని తెలిపారు. ఏఐసిటిఇ కల్పించిన హానర్స్ డిగ్రీ, మైనర్ డిగ్రీ అవకాశములను వినియోగించుకొని 35 మంది హానర్స్ డిగ్రీ ని,16 మంది మైనర్ డిగ్రీ ని పొందారని తెలిపారు. విద్యార్థినీ విద్యార్థులు నైపుణ్యాభివద్ధి సాధిస్తూ ఉజ్వల భవిష్యత్తు పొందాలని ఆశించారు. ఈ కార్యక్రమానికి కళాశాల కో సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ రామకష్ణ వల్లూరుపల్లి, ప్రిన్సిపాల్ డా.బి.కరుణ కుమార్, వైస్ ప్రిన్సిపాల్స్ డా. పి.కోదండ రామారావు, డా.ఎం.ఆర్. సీ.హెచ్. శాస్త్రి, డైరెక్టర్ పి.జి.సి.ఆర్.డి.,డా.జి.వి.ఎస్. ఎన్. ఆర్.వి.ప్రసాద్ పాల్గొన్నారు.

ప్రజల ఆకాంక్షలు నెరవేరేలా పనిచేస్తాం : బుద్ధప్రసాద్

ప్రజాశక్తి-చల్లపల్లి : ప్రజల ఆకాంక్షలు నెరవేరేలా నూతన ప్రభుత్వం పని చేస్తుందని అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ అన్నారు. ఆదివారం చల్లపల్లి మండలం పాగోలు శివారు మేకావారిపాలెంలో టీడీపీ యువనేత గుత్తికొండ వంశీ, మేకావారిపాలెం గ్రామ టీడీపీ గౌడ యువత ఆధ్వర్యంలో సార్వత్రిక ఎన్నికల విజయోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహి ంచారు. శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్, ఆయన తనయుడు, నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ ముఖ్య అతిధులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు, యువత, మహిళలు, పేదల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వ పరిపాలన ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి యార్లగడ్డ శ్రీనివాసరావు, టీడీపీ సీనియర్ నాయకులు వేమూరి రమేష్, మేకా పెద్దబ్బాయ్, తెలుగు యువత జిల్లా నాయకులు గుత్తికొండ వంశీ, పారిశ్రామికవేత్తలు గుత్తికొండ కోటేశ్వరరావు, రావెళ్ళ ఉదయ్, మాజీ డీసీ చైర్మన్ నిడమానూరు దిలీప్ కుమార్, మేకా శ్రీను, కోట పద్మావతి, చల్లపల్లి సర్పంచ్ పైడిపాముల కష్ణకుమారి, ఎంపీటీసీ సభ్యులు మాలెంపాటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



బుద్ధప్రసాద్‌ను సత్కరిస్తున్న దృశ్యం



చికెన్ దుకాణం వద్ద కొనుగోలుదారులు

అధికారుల ఆదేశాలు బేఖాతరు


నందిగామలో విచ్చలవిడిగా మాంసం విక్రయాలు

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ పట్టణ ప్రాంతంలో అధికారుల ఆదేశాలను మాంసం దుకాణ దారులు ధిక్కరించారు. పట్టణంలో పలు చోట్ల చికెన్, మటన్ చాటు మాటుగా అమ్ముకుని సొమ్ము చేసుకున్నారు. డయేరియా విజృంభిస్తున్నందున ఆదివారం మాసం విక్రయించొద్దని జారీ చేసిన అధికారుల ఆదేశాలను నందిగామ అధికారులు పట్టించుకోలేదు. రెవెన్యూ, మున్సిపల్ అధికారులు, జిల్లా అధికారుల ఆదేశాలను కూడా బేకాతరు చేసి, మాంసం దుకాణదారులు, ఎప్పటిలాగానే ఆదివారం కూడా, ప్రత్యేకంగా అధిక ధరలకు అమ్ముతున్నా కనీసం ఆ షాపుల వైపు అధికారులు కన్నెత్తి చూడలేదు. వీరిపై తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. నందిగామ ఇన్‌చార్జ్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ గురువారం మాట్లాడుతూ నందిగామలో ఆదివారం చికెన్, మటన్ విక్రయాలు జరపకుండా షాపులు మూయించామని, కొంతమంది చాటుమాటుగా చికెన్, మటన్ విక్రయాలు జరిపినట్లు తన దృష్టికి వచ్చిందని వారిపై చర్యలు తీసుకుంటామని చెప్పారు.

గిరిజన యూనివర్శిటీలను అందుబాటులోకి తేవాలి : రామకృష్ణ

ఎరుకుల ఆత్మగౌరవ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామకృష్ణ

ప్రజాశక్తి - వన్‌టౌన్ : గత ప్రభుత్వం రాష్ట్రంలో గిరిజన విద్యార్థుల కోసం ఏర్పాటుచేసిన గిరిజన యూని వర్శిటీలు పూర్తిచేసి నూతనంగా ఏర్పడిన ఎన్‌డిఎ ప్రభుత్వం అందు బాటులోకి తేవాలని, గిరిజన కుటుంబాలను ఆదు కోవాలని ఆంధ్రప్రదేశ్ ఎస్‌టి కార్పొరేషన్ మాజీ డైరెక్టర్, ఎరుకుల ఆత్మగౌరవ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు మద్దిల రామకృష్ణ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ఎరుకుల ఆత్మగౌరవ సేవా సంఘం రాష్ట్ర కమిటీ సంఘం సమావేశం రాష్ట్ర ప్రెసిడెంట్ మద్దిల రామకష్ణ ఆధ్వర్యంలో నగరంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర నలుమూలల నుండి సంఘం రాష్ట్ర నాయకులు అనేకమంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం ఎన్‌డిఏ ప్రభుత్వం అధికారంలో రావటానికి పార్టీలకు అతీతంగా కృషిచేసిన కొందరు సంఘ నాయకులను, సంఘ పెద్దలను సన్మానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మద్దిల రామకృష్ణ మాట్లాడుతూ తమ సంఘం ఏర్పడినప్పటి నుండి ఇప్పటి వరకు రాష్ట్రవ్యాప్తంగా గత ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గిరిజన విద్యార్థుల కోసం, రాష్ట్రంలో గిరిజన యూనివర్సిటీలు మొదలుపెట్టి ఇప్పటికే 72 శాతం పనులు పూర్తి చేయడం జరిగిన విషయాన్ని గుర్తుచేశారు. మిగిలిపోయిన పనులను కొత్తగా ఏర్పడిన ఎన్‌డిఏ ప్రభుత్వం పూర్తిచేసి గిరిజన విద్యార్థులకు యూనివర్సిటీలను అందుబాటులోకి తేవాలని కోరారు.


సంఘం నాయకులను, పెద్దలను సన్మానిస్తున్న దృశ్యం

బాధిత కుటుంబానికి 'దీవెన' సాయం

ప్రజాశక్తి - వన్‌టౌన్ :

పెరాలసిస్ వ్యాధితో బాధపడుతూ చేయి కాలు పనిచేయక మంచం మీద ఉంటూ జీవనం సాగిస్తున్న కృష్ణలంకకు చెందిన జైరామ్ నలుగురు పిల్లలతో జీవనం సాగిస్తున్నారు. అయితే కుటుంబ పోషణ భారంగా ఉండటంతో సహాయం కోసం దీవెన ఫౌండేషన్‌ను ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో దీవెన ఫౌండేషన్ విజయవాడ సిటీ పోలీస్ వారి తరుపున సంబంధిత బాధిత కుటుంబానికి రెండు నెలలకు సరిపడా నిత్యావసర సరుకులను గ్రూప్ సభ్యులు, కానిస్టేబుల్ శరత్ కుమార్ ఆదివారం నాగేంద్ర ఇంటికి వెళ్లి సహాయం అందజేశారు.

భవానీపురం రైతుబజార్ పరిశీలన

ప్రజాశక్తి - వన్‌టౌన్ :

భవానీపురం పోలీస్ కాలనీలో గల నారా చంద్రబాబు నాయుడు రైతు బజార్‌ను స్థానిక వర్తకులు, వినియోగదారులు, స్థానిక ప్రజలు కలిసి అనేక సమస్యలను పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి కార్యాలయానికి తెలిపిన నేపథ్యంలో ఎంఎల్ఎ ఆదేశాల మేరకు వారి వ్యక్తిగత కార్యాలయ సిబ్బంది శివరామ్ స్థానిక నాయకులు ముదిగొండ శివతో కలిసి ఆదివారం రైతుబజార్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా గత వైసిపి ప్రభుత్వంలో రైతు బజార్లో అనేక అవకతవకలు జరిగాయని, స్థానిక రైతు బజార్ సిబ్బంది కూడా వారికి కొమ్ముకాశారని, రైతులను వ్యాపారస్తులను అనేక ఇబ్బందులకు గురిచేశారని ఫిర్యాదులు ఇచ్చిన వినియోగదారులను కూడా పట్టించుకోలేదని, మున్సిపల్ సిబ్బంది కూడా శుభ్రత విషయంలో అజాగ్రత్తగా ఉన్నట్లు బృందం నిర్ధారణకు వచ్చింది. కరోనా సమయంలో రైతు బజార్ ద్వారా జీవనోపాధిలేని వందలాది కుటుంబాలకు అండగా నిలబడి ఇతర జిల్లాల నుండి కూడా కూరగాయలను, పండ్లను రవాణా చేసుకొని రైతులను ఆదుకోవడంలో ముదిగొండ శివ కీలకపాత్ర పోషించారని అప్పటి రైతు బజార్ సిబ్బంది కొనియాడారు. రైతు బజార్‌కు కూతవేటు దూరంలో ఉన్న స్థానిక కార్పొరేటర్ పడిగపాటి చైతన్య రెడ్డి గానీ అప్పటి పశ్చిమ ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాస్ గాని రైతు బజార్ సమస్యలను పట్టించుకోలేదన్నారు. ఈ పర్యటనలో సమస్యలను ఉద్దేశించి కార్యాలయ సిబ్బంది శివరామ్ మాట్లాడుతూ సమస్యలపై వెంటనే స్పందించాలని ఒక వారం రోజుల్లో రైతు బజార్ సిబ్బంది వర్తకులకు వినియోగదారులకు ఉన్న ఇబ్బందులను తొలగించాలని సిబ్బందిని కోరారు. ఈ పర్యటనలో స్థానిక 42వ డివిజన్ టిడిపి అధ్యక్షులు శివాజీ ముదిరాజ్, కార్యదర్శి పెద్ది సతీష్, రైతు బజార్ వర్తకులు కేసన రమేష్ గౌడ్, బోరుగొర్ల వెంకట్రావు యాదవ్ పాల్గొన్నారు.


రైతు బజార్‌ను పరిశీలించిన సుజనా కార్యాలయ బృందం

డ్రైయినేజీ అస్తవ్యస్తం

పరిస్థితిని సమీక్షించిన కార్పొరేటర్ మాధురీ లావణ్య

ప్రజాశక్తి - భవానీపురం :

స్థానిక 45వ డివిజన్ తోట కనకమ్మ వీధిలో చివర ఉన్న ఖాళీ ప్రదేశంలో కార్పొరేషన్ ప్రైవేట్ కాంట్రాక్టర్ డ్రైనేజీ సిల్ట్, బిల్డింగుల వ్యర్థాలు తీసుకువచ్చి గుట్టలు గుట్టలుగా వేయడంతో ఆ ప్రాంతమంతా తీవ్ర దుర్గంధ భరితంగా తయారైంది. తాము నివాసం ఉంటున్న ఇళ్ల వద్ద డ్రెయినేజీ సిల్ట్ వాసన భరించలేకపోతున్నామని, దోమలు, ఈగలతో సతమతమవుతున్నామని, పాములు తేళ్లు తదితర విషజీవులు సంచరిస్తున్నాయంటూ అక్కడి నివాసితులు స్థానిక 45 డివిజన్ కార్పొరేటర్ మైలవరపు మాధురి లావణ్య కు ఫిర్యాదు చేశారు. దీంతో ఆదివారం ఆ ప్రాంతాన్ని కార్పొరేటర్ మాధురి లావణ్య పరిశీలించారు. అక్కడ ఉన్న డ్రైనేజీ సిల్ట్, వేస్ట్ మెటీరియల్ డంపింగ్ గుట్టలను చూసి అవాక్కయ్యారు. ఈ సందర్భంగా కార్పొరేటర్‌తో స్థానికులు తమ బాధను మొరపెట్టుకున్నారు. రాత్రుళ్ళు చెత్త తీసుకొచ్చే ట్రాక్టర్ల ద్వారా ఈ ప్రాంతమంతా డ్రైనేజీ సిల్ట్ తదితర వ్యర్థాలను డంపు చేసేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై కార్పొరేటర్ మాధురి లావణ్య మాట్లాడుతూ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు వివిధ ప్రాంతాల్లోని డ్రైనేజీల్లో సిల్ట్ తీసే కాంట్రాక్టర్లను నియమించి కార్పొరేటర్లకు తెలియకుండా ఖాళీ ప్రదేశాల్లో డ్రైనేజీ సిల్ట్, వ్యర్థాలను పడవేయడం సరైంది కాదన్నారు. ఇలా ఇళ్ల వద్ద ఉన్న ఖాళీ స్థలాల్లో డ్రైనేజీ సిల్ట్‌ని డంప్ చేయడం వల్ల స్థానికులకు మలేరియా, డయోరియా వంటి వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కార్పొరేషన్‌కు తగినంతమంది శానిటరీ సిబ్బంది ఉన్నా కూడా డ్రైనేజీ సిల్ట్ పనులను కాంట్రాక్టర్లకు అప్పగించడం ద్వారా కోట్ల రూపాయలు వృథా చేస్తున్నారని ఆందోళన వ్యక్తంచేశారు. తోట కనకమ్మ వీధిలో స్థానికులు పడుతున్న ఇబ్బందులను తాను మున్సిపల్ కమిషనర్ దృష్టికి, పశ్చిమ శాసనసభ్యులు వై.సుజనా చౌదరి దృష్టికి తీసుకెళ్తానని ఆమె చెప్పారు. స్థానిక నాయకులు మైలవరపు కృష్ణ మాట్లాడుతూ తోట కనకమ్మ వీధిలో డ్రైనేజీ సిల్ట్ వ్యర్థాలను వేయడం వలన స్థానిక ప్రజలు మలేరియా, డయేరియా వంటి వ్యాధులు వచ్చే పరిస్థితి ఉందని స్థానికులు ఆందోళన చెందుతున్నారని చెప్పారు. వెంటనే ఇటువంటి చర్యలను నిలుపుదల చేయాలని ఈ సందర్భంగా కార్పొరేషన్ అధికారులను కోరారు.


డ్రైనేజీ సిల్ట్ డంపును పరిశీలిస్తున్న కార్పొరేటర్ మాధురీ లావణ్య

పలు సమస్యలపై సిఎం, మంత్రికి ఎంఎల్ఎ వినతి

ప్రజాశక్తి- నందిగామ : వేదాద్రి ఎత్తి పోతల పథకం పునరుద్ధరణకు 15 కోట్ల మంజూరుకు సిఎం నారా చంద్రబాబు నాయుడు, జలవనరుల శాఖ మంత్రి డా.నిమ్మల రామానాయుడుకు ఎంఎల్ఎ తంగిరాల సౌమ్య లేఖ ద్వారా వివరించారు. వేదాద్రి-కంచల ఎత్తిపోతల పథకానికి మరమ్మతులు చేసి రైతులకు తక్షణమే నీరు ఇవ్వాలని నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య లేఖను సిఎం చంద్రబాబుకు, ఆ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకు అందజేశారు. అసెంబ్లీ సమావేశాలకు హాజరైన సిఎం నారా చంద్రబాబు నాయుడును అసెంబ్లీలో కలిసి లేఖను అందజేశారు. ఈ క్రమంలో గత టీడీపీ హయాంలో నిరాటంకంగా సాగిన ఎత్తిపోతల పథకం వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి మూలనపడిందని ముఖ్యమంత్రికి వివరించారు. నిధులు మంజూరు చేసి రైతులను ఆదుకోవాలని సౌమ్య కోరారు. గత ప్రభుత్వం ఎత్తిపోతల పథకంపై దృష్టి సారించకపోవటం శోచనీయమన్నారు. అనంతరం జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడిని ఆయన ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిసి వినతిని అందించారు. నందిగామ అసెంబ్లీ నియోజకవర్గంలోని నందిగామ, చందర్లపాడు మండలాల్లోని ఆయకట్టు ప్రాంతంలో అత్యధికంగా సాగునీరు ఈ స్కీం ద్వారా అందుతోందని, గత వైసీపీ హయాంలో పంపుల వైఫల్యం మరియు ఇతర పెద్ద మరమ్మతుల కారణంగా గత 3 సంవత్సరాల నుండి పనిచేసే పరిస్థితిలో లేదన్నారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యను పరిష్కరించడానికి 17,366 ఎకరాల ఆయకట్టుకు సాగునీటిని అందించడానికి హామీ ఇవ్వడానికి వేదాద్రి - కంచల ఎల్ఐ స్కీమ్ పునరుద్ధరణ కోసం రూ.15 కోట్ల నిధులను మంజూరు చేయవలసిందిగా కోరినట్లు తెలిపారు.



నేడు హుండీ లెక్కింపు

ప్రజాశక్తి - నందిగామ :

అంబారుపేటలో సత్యమ్మ ఆలయ ప్రాంగణంలో ఈ నెల 24వ తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు హుండీ కానుక లెక్కింపు నిర్వహించనున్నట్లు ఆలయ ఇఒ పామర్తి సీతారామయ్య తెలిపారు. ఆసక్తిగల భక్తులు హుండీ కానుక లెక్కింపులో పాల్గొనవచ్చని ఈవో తెలిపారు. ఈనెల 26న బుధవారం అంబారుపేట సత్యమ్మ అమ్మవారి ఆలయం వద్ద కొబ్బరి చిప్పలు పోగు చేసుకునే హక్కుకు టెండర్ కం బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆసక్తిగల వారు బహిరంగ వేలంలో పాల్గొనవచ్చని ఈవో తెలిపారు. నందిగామ మండలం పెద్దవరం గ్రామంలో వేంచేసిన శ్రీ నీలకంఠేశ్వర స్వామి ,శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయాలకు చెందిన భూములకు టెండర్ కం బహిరంగ వేలంపాట నిర్వహించనున్నట్లు ఆలయ ఇఒ గంగాధర్ తెలిపారు. ఈనెల 24వ తేదీ ఉదయం 10 గంటలకు పెద్దవరం ఆలయాల ప్రాంగణంలో ఆలయాలకు చెందిన య26.40 సెంట్లుజరిగే భూముల కౌలు బహిరంగ వేలంలో ఆసక్తిగల రైతులు పాల్గొనవచ్చని ఇఒ గంగాధర్ తెలిపారు.

దుర్గమ్మకు బోనాలు

ప్రజాశక్తి - నందిగామ : ఆదివారం నందిగామ పట్టణం 16వ వార్డులో శ్రీ కనకదుర్గమ్మ తల్లికి మహిళలు బోనాల మహో త్సవ కార్యక్రమం నిర్వహిం చారు. అమ్మవారికి మొక్కులు చెల్లించు కున్నారు. నందిగామ ఎంఎల్ఎ తంగిరాల సౌమ్య పాల్గొని మాట్లాడుతూ వైసిపి అవసరాల కోసం ప్రభుత్వ భూములను చవకగా కొట్టేసి.. నిబంధనలు పాటించకుండా పార్టీ కార్యాల యాలను నిర్మాణం చేయడం, ఇది ఐదేళ్ల వైసిపి పాలనలో ప్రజాపాలన మాటున జరిగిందని మండిపడ్డారు. దుర్గమ్మ ఆగ్రహంతో వైసిపికి అధికారం దూరమై, రాష్ట్రంలో రాక్షసుడి రాక్షసపాలన పోయి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానికులు, పట్టణ పార్టీ నేతలు పాల్గొన్నారు.

ఇంద్రకీలాద్రికి చేరుకున్న రాజధాని రైతులు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ఆంధ్రప్రదేశ్‌లో నూతన రాజధాని కోసం గతంలో భూములు ఇచ్చిన వేలాదిమంది రైతులను వైసిపి ప్రభుత్వం, ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి అనేక ఇక్కట్లకు గురి చేసిన నేపథ్యంలో ఆ ప్రభుత్వంపై పెద్ద ఎత్తున పోరాటం చేసిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో అమరావతి రాజధానిని నిలబెట్టేందుకు ఐదేళ్లు చేపట్టిన పోరాటం విజయవంతం అయినందున రాజధాని రైతులు, మహిళలు పెద్ద సంఖ్యలో ఆదివారం దుర్గమ్మ దర్శనం చేసుకుని మొక్కులు చెల్లించుకున్నారు. రైతుల చిహ్నమైన ఆకుపచ్చ కండువాను మెడలో వేసుకుని సంప్రదాయ దుస్తుల్లో అమ్మవారికి పసుపు, కుంకుమ, పండ్లు పట్టు వస్త్రాలు, పొంగళ్లు తీసుకుని కాలి నడకన ఇంద్రకీలాద్రికి చేరుకున్నారు.

అమరావతి రైతుల వెంట తాటికొండ శాసనసభ్యులు శ్రావణ్ కుమార్ :

అమరావతి రైతులు, మహిళలకు సంఘీభావం తెలుపుతూ తాటికొండ శాసనసభ్యులు శ్రావణ్ కుమార్ కూడా దుర్గమ్మ దర్శనానికి విచ్చేశారు. ఆలయ కార్యనిర్వహణాధికారి కెఎస్ రామారావు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమరావతి రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అమ్మవారి దర్శనం చేయించాలని ఆలయ అధికారులను ఆదేశించారు.

ఏం కొనాలి...ఏం తినాలి

• పెరిగిన కూరగాయల ధరలతో సామాన్యుల ఇబ్బందులు



ప్రజాశక్తి- గన్నవరం : కూరగాయల ధరలు భగ్గుమంటున్నాయి. నెల రోజుల్లో వీటి ధర లు ఒకటికి రెండు రెట్లు పెరిగాయని జనాలు చెబుతున్నారు. కొన్ని రకాల రేట్లు వింటేనే భయం వేస్తోంది. ఇలాగైతే జీవనం కష్టమని మహిళలు అంటున్నారు. కూరలు వండలేని వారు పచ్చడి మెతుకులతో సరిపెట్టుకో వాల్సిందే. గన్నవరం ప్రాంతంలో బీర, దోస, వంకాయ తోటలున్నాయి. వాటిల్లో పంట ఇప్పుడే సాగు చేస్తున్నట్లు రైతులు తెలిపారు. విజయవాడ హనుమాన్ జంక్షన్ ఏరియాల నుంచి కూరగాయలు దిగుమతి చేసుకుం టున్నారు. వ్యాపారుల వద్ద మాత్రం రేట్లు రేగిపో తున్నాయని అంటున్నారు. చిత్రం ఏమంటే పది రూపాయలున్న సొరకాయ రేటు రూ.30కి పెరిగిందంటేనే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. కొన్ని రకాల కూరగాయల రేట్లు వింటే భయం వేస్తోందని మహిళలు చెబుతున్నారు. ఈ రేట్లతో సామాన్యులు బతకడం కష్టమనే వాదన వినిపిస్తోంది.

రేట్లు పరిశీలిస్తే... టమాట కిలో 100, బీరకాయ కిలో 80, దోసకాయ కిలో 40, క్యారెట్ 80, వంకాయ కిలో 50రూపాయలు, బెండకాయ కిలో 50 రూపాయలు, పచ్చిమిర్చి కిలో 150 ఈ విధంగా అన్ని కూరగాయల రేట్లు విపరీతంగా పెరిగాయి.

ఇవేం ధరలు బాబోయ్
బేబి, కేసరపల్లి



వంకాయలు కిలో రూ.50కి పెరగడంతో కూర వండలేని పరిస్థితి వచ్చింది. మిగిలిన కూరగాయలూ కిలో 40 నుంచి 80 వరకు ధరలు పలకడంతో మరింత ఇబ్బంది అవుతుంది. సామాన్యులు కూరలు వండాలంటే ఆలోచించాల్సి వస్తుంది. ధరలు తగ్గితేనే వంకాయ కూరవండేది.

ఈ ధరలు ఎప్పుడు తగ్గుతాయో
బాజీ, తెంపల్లి



భారీగా పెరిగిన కూరగాయల ధరలు పరేషాన్ని గురి చేస్తున్నాయి. చికెన్ రేటు కిలో 260 అమ్ముతుంటేనే అమ్మో అంటున్నాం. ఇప్పుడు కిలో క్యారెట్ రూ.30 నుంచి రూ.80కి పెరిగింది. బెండ, బీర రూ.50కి చేరింది. ఇలాగైతే పేదవాళ్ల జీవనం కష్టంగా మారుతుంది.

ప్రభుత్వం రంగంలో దిగాలి
బి.శ్రీను, గొల్లనపల్లి



అధికారులు రంగంలో దిగి కూర గాయల రేట్లు తగ్గించాలి. రైతుల నుంచి నేరుగా కొను గోలు చేసి జనాలకు అందేలా చూడాలి. ప్రవేటు వ్యాపారుల వద్ద తగ్గేలా చర్యలు తీసుకోవాలి. పెరిగిన కూరగాయల ధరలతో భోజనం హోటళ్లలో భోజనం రేటు రూ. 60 నుంచి రూ.100కి పెంచారు.

కొండాలమ్మను దర్శించుకున్న యాత్రికులు



ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : జిల్లాలో ప్రసిద్ధిగాంచిన మండలంలోని వేమవరం గ్రామంలో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారిని యాత్రికులు ఆదివారంఅధిక సంఖ్యలో దర్శించుకున్నారు. వివిధ ప్రాంతాల నుండి సుమారు 20 వేల మంది భక్తులు అమ్మవారిని దర్శించుకొని పాల పొంగళ్ళు సమర్పించి వారి వారి మొక్కుబడులు తీర్చుకున్నట్లు ఆలయ కార్యనిర్వ హణాధికారి కానూరి సురేష్ బాబు తెలిపారు. ఆలయానికి విచ్చేసిన యాత్రికులకు ఎలాంటి అసౌక ర్యాలు కలగకుండా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

యార్లగడ్డకు హెచ్‌ఎంల అభినందన



వెంకట్రావు కలిసిన హెచ్‌ఎంలు

ప్రజాశక్తి-గన్నవరం
గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావును ప్రధానోపాధ్యా యుల సంఘం నాయకులు ఆదివారం గురు నానక్ కాలనీ రోడ్డులోని ఎమ్మెల్యే ఆఫీసులో కలిసి అభినందించారు. ఆంధ్రప్రదేశ్ ప్రధానోపాధ్యాయ సంఘం కృష్ణా జిల్లా విభాగం గౌరవ అధ్యక్షులు కే.ఎస్. జగదీశ్వరరావు (గొల్లన పల్లి), అధ్యక్షులు వై.ఎస్.ఎన్ ప్రసాద్ (తాడంకి), కార్యదర్శి కే.విజయ్ (వేలేరు), సభ్యులు టీవీ. నాగేశ్వరరావు (బాపులపాడు), కే. కృష్ణమోహన్ (మల్లవల్లి), డి. ఝాన్సీ లక్ష్మి (గన్నవరం), కే. సుబ్రహ్మణ్యం (గొడవర్రు) తదితరులు ఉన్నారు. పాఠశాలల్లోని సమస్యలు, హెచ్ఎం ల సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.



మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సమరం

సెలవు రోజుల్లో పాఠశాలలు నిర్వహిస్తున్న

యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి - గుడివాడ : ప్రైవేట్ అండ్ కార్పొరేట్ విద్యాసంస్థలకి తొత్తులుగా వ్యవహరిస్తున్న విద్యాశాఖపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎస్ సమరం డిమాండ్ చేశారు. గుడివాడ నియోజకవర్గంలో చైతన్య, నారాయణ, గౌతం విద్యాసంస్థలు విచ్చలవిడిగా ఆదివారం సెలవు అని తెలిసి కూడా 9,10 తరగతి విద్యార్థులకు క్లాసులు నిర్వహించడంపై పాఠశాలల యాజమాన్యాన్ని ప్రశ్నించగా పొంతనలేని సమాధానాలతో స్థానిక ఎంఈఓ డీఓవైక తమకు అనుమతులు ఇచ్చారని అందుకే తరగతులు నిర్వహిస్తున్నామని చెప్పడం సరైందికాదన్నారు. ఈ విషయంపై స్థానిక ఎంఈఓ1, ఎంఈఓ2 లను ఎస్ఎఫ్ఐ ప్రశ్నించగా పైనుంచి డీఈవో పర్మిషన్ ఇచ్చారని తమకు సంబంధం ఏమీ లేదని సమాధానం చెబుతున్నారన్నారు. ఇది ఎంతవరకు సబబు అని విద్యాశాఖని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తున్నామన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, అదేవిధంగా డీఈవో సుల్తాన్ బేగం పరిశీలించి సండే క్లాసులు నిర్వహించకుండా పర్యవేక్షించాలని కోరారు. ఎవరైతే శెలవు దినాలలో స్కూల్ నిర్వహిస్తున్నారో ఆ పాఠశాల గుర్తింపు రద్దు చేయాలని వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా గుడివాడ విద్యాశాఖ అధికారులు ఎంఈఓలపై కూడా చర్య తీసుకుని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐగా విద్యాశాఖ అధికారి కార్యాలయం ముట్టడిస్తామని అవసరమైతే ఆందోళన కార్యక్రమాన్ని చేస్తామన్నారు. ప్రైవేట్ విద్యా సంస్థలకు ఫీజులు పట్టికను నోటీసు బోర్డులో అంటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి ఎస్ సమీర్, జిల్లా ఉపాధ్యక్షులు సలీం పాల్గొన్నారు.



శిథిలమైన గేట్లను పరిశీలిస్తున్న శీలం నారాయణరావు

శిథిలావస్థకు చేరిన గేట్లు మార్చాలి

ప్రజాశక్తి-చల్లపల్లి (మొవ్వ) : శిథిలమైన రెగ్యులేటర్ గేట్లను వెంటనే మరమ్మతు చేయించాలని ఏపీ కౌలు రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి శీలం నారాయణరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండల పరిధిలోని చినముత్తేవి గ్రామంలోకౌలు రైతులతో గేదలకోడుపై శిథిలమైన రెగ్యులేటర్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గేదెల కోడుపై పదిహేను సంవత్సరాల క్రితం నిర్మించిన రెగ్యులేటర్లు శిథిలావస్థకు చేరి రెండు గేట్లు తుప్పు పట్టి సంవత్సరం క్రితం శిథిలమైనాయన్నారు. గత సంవత్సర కాలంగా సంవత్సరం శిథిలమైన రెగ్యులేటర్ గేట్ల గూర్చి కౌలు రైతులు ఇరిగేషన్ అధికారుల దృష్టికి తీసుకువెళ్ళినా అతిగతి లేక కాలం వెళ్లపుచ్చుతున్నారని ఆరోపించారు. ఈ సంవత్సరం అయినా మురుగు కాలువపై గేట్లు బిగించినట్లయితే వెయ్యి ఎకరాలకు సాగు అందుతుందని రైతుల ఆశాభావం వ్యక్తం చేస్తున్నారన్నారు . కావున ప్రజా ప్రతినిధులు సంబంధిత అధికారులు స్పందించి శిథిలమైన రెగ్యులేటర్ రెండు గేట్లు పునరుద్ధరించాలని ఏపీ కౌలు రైతు సంఘం జిల్లా

సమస్యలు పరిష్కరించాలని ఎంఎల్ఎకు వినతి



ఎంఎల్‌ఎకు వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

పెనమలూరు : తాడిగడప మున్సిపాలిటీలో ప్రజా సమస్యలపై పెనమలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే బోడె ప్రసాద్ స్థానిక ద్వారకాతిరుమల కళ్యాణ మండపంలో ప్రజా దర్బారు నిర్వహించారు. ఈ సందర్భంగా తాడిగడప మున్సిపాలిటీ లో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కార్మికులు ఎంఎల్ఎకను కలిసి వినతిపత్రం అందించారు. రత్న కరుణ. ఏడుకొండలు, కృష్ణ, నరేంద్ర, నరసింహారావు, సురేష్ పాల్గొన్నారు. అలాగే భవన నిర్మాణ కార్మిక సంక్షేమ సంఘంబోర్డుని తిరిగి తెరిపించాలని కోరుతూ నాయకులు వినతిపత్రం అందించారు. బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ సంఘం నాయకులు షేక్ మస్తాన్ వలి, సిఐటి యు కార్యదర్శి ఉప్పాడ త్రిమూర్తులు, శంకర్ ,సరళ, ప్రసన్న లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. అలాగే తాడిగడప సెంటర్లో గాంధీ విగ్రహం, సుందరయ్య విగ్రహం, అల్లూరి సీతారామరాజు విగ్రహం ఏర్పాటు చేయాలని కూడా ఎంఎల్ఎకు వినతిపత్రం అందించారు. సిపిఎం మండల కార్యదర్శి ఉప్పాడ త్రిమూర్తులు, ఎస్కే మస్తాన్ వలి. పి సత్యనారాయణ. డి సింహచలం.లక్ష్మీ ప్రసన్న. వై సరళ. పి పాత లక్ష్మి. యు ఈశ్వరి. సిహెచ్ భవాని. ముద్ర పోయిన దుర్గ. వీరితోపాటు స్థానిక ప్రజలు పాల్గొన్నారు. అలాగే ఉయ్యూరు సెంటర్ కంకిపాడు సెంటర్ తాడిగడప సెంటర్లో మహిళలకు టాయిలెట్స్ కట్టించాలని పెనమలూరు మండలం ఐద్వా మహిళా సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. అలాగే మహిళా సంఘం కార్యదర్శి పుసులూరు పాత లక్ష్మీ, సిహెచ్ భవాని ఐద్వా తాడిగడప మున్సిపాలిటీ నాయకురాలు ఉప్పాడ ఈశ్వరి, ఐద్వానాయకురాలు దిశ రివణమ్మ, ముద్ర పోయిన దుర్గ. సరళ. రత్న కరుణ. వీరమ్మ. కృష్ణకుమారి. గంగమ్మ. లక్ష్మి. విజయ దుర్గ పాల్గొన్నారు.



వెలంపల్లితో ఆలయ కమిటీ

వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్న వెలంపల్లి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : స్థానిక చిట్టినగర్‌లోని శ్రీ పద్మావతి గోదాదేవి సమేత గరుడాచల స్థిత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీవారి త్రయోదశ బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆదివారం ఉదయం స్వామివారికి నిత్య హోమం, బలిహారణ, సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా పశ్చిమ మాజీ శాసనసభ్యులు, రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖా మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు. ఆలయ మర్యాదలతో దేవస్థానం కమిటీ సభ్యులు వెలంపల్లికి ఆహ్వానం పలికి తీర్ధ ప్రసాదాలు అందజేశారు. సాయంత్రం శ్రీవారి కల్యాణ మహోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు లింగిపిల్లి అప్పారావు, కార్యదర్శి మరుపిళ్ల హనుమంతరావు, కోశాధికారి పిళ్ళా శ్రీనివాసరావు (న్యాయవాది), సహాయ కార్యదర్శి పొట్నూరి రాజా, కార్యవర్గ సభ్యులు పోతిన బేసికంటేశ్వరుడు పాల్గొన్నారు.



పేద విద్యార్థులకు సాయం అందజేస్తున్న అబ్దుల్ కలాం వాకర్స్ అసోసియేషన్ సభ్యులు

ఆర్థికసాయం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : అబ్దుల్ కలాం వాకర్ అసోసియేషన్ కెఎల్‌రావు పార్క్ ఆధ్వర్యంలో చదువు నిమిత్తం ముగ్గురు వాకింగ్‌లో సభ్యులైన విద్యార్థులకు అసోసి యేషన్ తరపున ఫీజు నిమిత్తం ఆర్థిక సాయం అందించారు. అసోసి యేషన్ సభ్యులందరూ కలిసి రూ.12 వేలు, జగుపిళ్ల శ్రీనివాస్ ఒక విద్యార్థికి సంవత్సరం పాటు చదువు నిమిత్తం రూ.20 వేలు, మరో విద్యార్థికి రూ.5 వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బిజెపి ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్ పాల్గొని మాట్లాడుతూ కెఎల్.రావు పార్క్‌లో అబ్దుల్ కలాం వాకర్స్ అసోసియేషన్ వారు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ ఈ రోజు విద్యార్థులకు ఫీజు నిమిత్తం ఇస్తున్న ఆర్థిక సహాయాన్ని హృదయపూర్వకంగా స్వాగతిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ కలాం ఉపాధ్యక్షుడు జగ్గుపిళ్ళ శ్రీనివాసరావు, కార్యదర్శి బలివాడ శివకుమార్ పట్నాయక్, అధ్యక్షులు జి.విజయ్ కుమార్, మరో వైస్ ప్రెసిడెంట్ పోతిన రమేష్, తదితరులు పాల్గొన్నారు.

తిరుపతమ్మ ఆలయానికి విరాళాలు

ప్రజాశక్తి - పెనుగంచిప్రోలు : స్థానిక శ్రీ తిరుపతమ్మ అమ్మవారి ఆలయంలో శ్రీ అంకమ్మ అమ్మవారి ఆలయ వెండి తాపడం నిర్మాణానికి ప్రకాశం జిల్లా బెస్తవారిపేట గాంధీ బజార్‌కు చెందిన వేగిచర్ల రవికుమార్ పద్మ పావని దంపతులు ఆదివారం రూ.10,111 లు, ప్రకాశం జిల్లా గిద్దలూరుకు చెందిన నారాపురం రంగ విటల్ రంగనాయకులు దంపతులు రూ.25,116 లు విరాళం ములను ఆలయ ఎఇఒ తిరుమలేశ్వరరావుకు అందజేశారు. వారికి ఆలయ ఇన్‌స్పెక్టర్ బద్దుల కృష్ణమోహన్ ఆలయ అర్చకులు వేద పండితులచే వేద ఆశీర్వచనం చేసి అమ్మవారి స్వామివారి శేష వస్త్రాలు, తీర్థ ప్రసాదం అందజేశారు.



విరాళాలిస్తున్న దాతలు

పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరాపై దృష్టి : సౌమ్య



ప్రజాశక్తి - నందిగామ : జిల్లాలో డయేరియా కేసులు విజృంభిస్తుండటంతో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ అప్రమత్తంగా ఉండాలని నందిగామ ఎంఎల్ఎ తంగిరాల సౌమ్య ఆదేశించారు. ఆదివారం ఆమె అధికారులతో మాట్లాడుతూ వార్డుల వారీగా ఎఎన్ఎంలు, ఆశా వర్కర్‌లు ఇంటింటి సర్వేచేసి పరిస్థితిని పరిశీలించాలన్నారు. తాగునీటి వనరులను బ్లీచింగ్ చేయటంతో పాటు గ్రామాల్లో పారిశుధ్య పనులను నిర్వహించాలని ఆదేశించారు. అధికారులు సమన్వయంతో పనిచేసి, అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించడం ద్వారా డయేరియాను సమర్థవంతంగా అడ్డుకోవచ్చన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత, చేతుల శుభ్రతపై ప్రజలకు, చిన్నారులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఓవర్‌హెడ్ ట్యాంకులను శుభ్రం చేయించడం, తాగునీటి పరీక్షలు చేయించడం ద్వారా తాగునీరు కలుషితం కాకుండా చూడాలన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఎంపిడిఒలు, మున్సిపల్ కమిషనర్‌లు పారిశుధ్య కార్యక్రమాలపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలన్నారు. వర్షపు నీరు నిలవకుండా చూడాలని, డ్రెయినేజీ వ్యవస్థలు మెరుగు పరచాలని ఆదేశించారు. కలుషిత ఆహారం ముప్పుపైనా ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు. ఎక్కడైనా డయేరియా కేసులు నమోదైతే వారికి సరైన వైద్యం అందించాలని ఆదేశించారు.

పారిశుద్ధ్యం అధ్వానం

ప్రజాశక్తి - నందిగామ :

నందిగామ రైతుబజార్ పక్కన పారిశుధ్యం అధ్వానంగా ఉంది. ప్రధాన రహదారి పక్కన డ్రెయినేజీ సౌకర్యం లేకపోవటంతో మురుగునీరు రోడ్డుపై నిలిచిపోతుంది. ఇళ్లనుండి వచ్చే మురుగునీరు కిందకు వెళ్లే మార్గం లేక దుర్గంధం వెదజల్లుతుంది. ప్రజలు చిల్లర కొట్టుకు వెళ్ళటానికి వీలు లేకుండా ఈ మురుగు అవాంతరంగా మారింది. అసలే డయేరియా విజృంభిస్తోంది. పారిశుధ్యం మాత్రం అధ్వానంగా ఉంది. నందిగామలో పలు వార్డుల్లో డ్రెయినేజీ సౌకర్యం లేదు. గత ప్రభుత్వంలో 16 కోట్ల రూపాయల వ్యయంతో నందిగామలో డ్రెయినేజీ నిర్మించారు. ఆ డ్రెయినేజీలు అవసరం లేని చోట నిర్మించారు. ప్రాధాన్యత కలిగిన ప్రదేశాల్లో డ్రెయినేజీ నిర్మించకపోవటం వల్ల నిరుపయోగంగా ఉన్నాయి. నందిగామలో పారిశుధ్య మెరుగుదలకు మున్సిపల్ అధికారులు మొక్కుబడిగా చర్యలు తీసుకుంటున్నారు. డ్రెయినేజీ నిర్మించటంలో మున్సిపల్ పాలకవర్గం, అధికార యంత్రాంగం పూర్తిగా విఫలమైంది. పారిశుధ్య మెరుగుదలకు మున్సిపల్ సమావేశం ఏర్పాటు చేయక కనీసం నాలుగు నెలలు అయింది. ఇప్పటికైనా మున్సిపల్ పాలకులు, అధికారులు సమీక్షలు చేసి పారిశుధ్య మెరుగుదలకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



నందిగామ రైతుబజారు పక్కన నిలిచిన మురుగు నీరు

మెడీక్లెయిమ్ కల్పించాలని వినతి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట :

రాష్ట్రంలో పనిచేస్తున్న పాత్రికేయులు అందరికీ మెడీ క్లెయిమ్ ద్వారా ఆరోగ్య బీమా కల్పించాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్‌యాదవ్‌కు ఆదివారం జగ్గయ్యపేట ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని అందించారు. గత ప్రభుత్వ హయాంలో పాత్రికేయులకు వైద్య సదుపాయాలు సక్రమంగా అందలేదని చంద్రబాబునాయుడు పాలనలో పాత్రికేయులకు మెడికల్ సౌకర్యాన్ని ప్రత్యేక పథకం ద్వారా అందించారని తెలిపారు. మరలా రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు పాలన చేపట్టిన సందర్భంగా రాష్ట్రంలో పత్రికా రంగంలో పనిచేస్తున్న పాత్రికేయులకు వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేక ఆరోగ్య బీమా పథకాన్ని అమలు చేయాలని, జగ్గయ్య పేట ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మంత్రి సత్య కుమార్‌యాదవ్‌కు ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ సమక్షంలో వినతిపత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్య పేట ప్రెస్‌క్లబ్ పాత్రికేయులు పాల్గొన్నారు.



మంత్రికి వినతిపత్రం ఇస్తున్న జగ్గయ్యపేట ప్రెస్‌క్లబ్ సభ్యులు

తొలకరి పలకరింపుతో పనుల్లో రైతులు

ప్రజాశక్తి - మైలవరం : పలు గ్రామాల్లో తొలకరి పలకరింపుగా జల్లులు పడటంతో రైతులు వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు. మైలవరం మండలంలోని పుల్లూరు, చంద్రగూడెం, సబ్జపాడు, చంద్రాల, కనిమేర్ల, పోరాటనగర్, వెల్వడం తదితర గ్రామాల్లో రైతులు పత్తి విత్తనాలను ముమ్మరంగా పెడుతున్నారు. మరికొందరు రైతులు పత్తి విత్తనాలను పెట్టేందుకు ఎద్దుల సహాయంతో సాల్లు తోలుతున్నారు. వరి పంట సాగు చేసేందుకు నారుమడులను మరి కొందరు రైతులు తమ పొలాలను సిద్ధం చేస్తున్నారు. గత ఏడాది మండలంలో 8 వేల ఎకరాల్లో పత్తి సాగు చేయగా ఈ ఏడాది కూడా 8 వేల ఎకరాల్లో పత్తి సాగు చేసేందుకు రైతులు సిద్ధమవుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో ఇప్పటికే పత్తి విత్తనాలను పెట్టగా రెండు రోజులుగా పడుతున్న చిరుజల్లులకు ఆదివారం మండలంలోని పలు గ్రామాల్లో రైతులు పత్తి విత్తనాలను పెడుతున్నారు. గత ఏడాది ప్రారంభంలో సరైన వర్షాలు లేకపోవడంతో పత్తిలో ఎదుగుదల లోపించటంతో పాటు గణనీయంగా దిగుబడులు తగ్గాయి. దీంతో రైతుకు పెట్టిన పెట్టుబడులు కూడా రాని పరిస్థితి నెలకొంది. గత ఏడాది వరి పంట చేతికొచ్చే సమయానికి తుఫాన్ రావడంతో వరి పంట మొత్తం నేలపాలైంది. దీంతో రైతు తీవ్రంగా నష్టపోయాడు. పుడమి తల్లిని నమ్ముకున్న రైతు మరల ఈ. ఏడాది పత్తి, వరిపైనే గంపెడు ఆశలు పెట్టుకొని సాగుకు సమాయత్తమవుతున్నారు.



మైలవరంలో పత్తి విత్తనాలు పెట్టేందుకు సాళ్లు తోలుతున్న రైతు



సబ్జపాడు పంట పొలాల్లో పత్తి విత్తనాలు పెడుతున్న మహిళలు



బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు చేయాలని వినతి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : జగ్గయ్యపేట పట్టణంలో బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు చేయాలని మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర కోరారు. జగ్గయ్యపేట పట్టణానికి అతిసార బాధితులను పరిశీలించేందుకు వచ్చిన ఆరోగ్య శాఖ మంత్రి వై.సత్యకుమార్, శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్‌కు ఆయన వినతిపత్రం అందజేశారు.

దేవస్థానంలో వార్షికోత్సవం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని అగ్రహారం గ్రామంలో పాలేరు ఒడ్డున వేంచేసియున్న ముత్యాలమ్మ తల్లి, సహ దేవతలు ప్రతిష్ట జరిగి సంవత్సరం దాటిన సందర్భంగా గ్రామస్తులు వార్షికోత్సవ కార్యక్రమాలు నిర్వహించుకున్నారు. మహిళలు ముత్యాలమ్మ ప్రభ బండిని ఏర్పాటు చేసి గ్రామోత్సవంతో దేవాలయం వరకు మేళతాళాలు, బోనాలతో అమ్మవారిని దర్శించుకున్నారు.



సిఎంను కలిసిన మహిళా నేతలు

ప్రజాశక్తి - నందిగామ : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని నందిగామ చెందిన మహిళా నాయకులు రాచూరి విజయలక్ష్మి, కల్పన నందిరాజులు మర్యాద పూర్వకంగా కలిశారు. బ్రాహ్మణులకు సముచిత స్థానం కల్పించమని కోరారు. రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన ఆధ్వర్యంలో నందిగామ, జగ్గయ్యపేటలో టిడిపి గెలుపునకు కృషి చేశామని తెలిపారు. టిడిపి విజయం కొరకు నియోజకవర్గాల్లోని బ్రాహ్మణులు పనిచేశారని తెలిపారు.



అంగన్వాడీలో గ్రాడ్యుయేషన్ డే

ప్రజాశక్తి - నందిగామ : కొడవటికల్లులో అంగన్‌వాడీ గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించారు. నందిగామ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో చందర్లపాడు మండలం, కొడవటికల్లులో అంగనవాడీలు ప్రీ ప్రైమరీ స్కూల్లో గ్రాడ్యుయేషన్ వేడుకలు జరిపించారు. సిడిపిఒ భాగ్య రేణుక ఆధ్వర్యంలో నిర్వహించారు. కొడవటికల్లు గ్రామంలో అంగన్వాడీ సెంటర్లో విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ శ్రీలత, అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్, లబ్ధిదారులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

పిజిటి హిందీ పోస్టులను భర్తీ చేయాలని వినతి



ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : డిఎస్సీలో పి.జి.టి. హిందీ పోస్టులను భర్తీ చేసి రాష్ట్రంలో దేశ అధికార భాష హిందీని కాపాడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయు డుకు, విద్యాశాఖా మంత్రి లోకేష్‌కు హిందీసేవాసదన్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి షేక్ గైబువల్లి విన్నవించారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం చేసిన విధ్వంసంలో జి.వో.నెం.117 విడుదలతో రాష్ట్రంలోని పాఠశాలలో నాణ్యమైన విద్య అందించలేని పరిస్థితికి తయారైందని పాఠశాల విలీనం వలన ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో ఉ పాధ్యాయులు విద్యార్థులకు సరైన న్యాయం చేయలేకుండా వున్నారని, చిన్నపిల్లలు పాఠశాలలకు వెళ్ళాలంటే చాలా కష్టమైందని దీనివలన తల్లిదండ్రులు ప్రవేటు పాఠశాలల వైపు చూస్తున్నారని కావున వెంటనే జి. వో. నెం. 117ను రద్దు చేయాలని రద్దు ద్వారా ఏర్పడిన ఖాళీలతోనే డిఎస్సీ నిర్వహించాలని విన్నవించారు. రాష్ట్రంలో మోడల్ స్కూల్స్, కె.జి.బి.వి.స్కూల్స్, వెల్ఫేర్ స్కూల్స్తో పాటు ఇంటర్ మీడియట్ వరకు ఉన్నతి కలిగిన పాఠశాలలో పి.జి.టి. హిందీ పోస్టులు లేని కారణంగా పదవ తరగతి తరువాత దేశ అధికార భాష హిందీ విద్యార్థులు చదవాలన్న అవకాశమే లేకుండా పోయిందని ఇది ఒక రకంగా దేశ అధికార భాషను నిర్లక్ష్యం చేయడమేనని తెలిపారు. కావున డిఎస్సీలో పి.జి.టి. హిందీ పోస్టులు భర్తీ చేయాలన్నారు.



ఏర్పాట్లు పరిశీలిస్తున్న మంత్రి పార్థసారథి, అధికారులు

27న రామోజీరావు సంస్మరణ సభ

ప్రజాశక్తి-కంకిపాడు : ఈనెల 27న తాడిగడప 100అడుగుల రోడ్డులో ఈనాడు అధినేత కిర్తీశేషులు రామోజీరావు సంస్మరణ సభను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, రామోజీరావు కుటుంబసభ్యులు హాజరు కానున్నారు. ఈసభ ఏర్పాట్లును మంత్రి పార్థసారథి, స్థానిక ఎమ్మెల్యే బోడే ప్రసాద్ పరిశీలించి, అధికారులుతో సమీక్ష ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాల కలెక్టర్లు డీకే బాలాజీ, ఢిల్లీరావు, కష్ణ ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మీ, సిఆర్‌డిఏ కమిషనర్ కాటంనేని భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

వరి పొలాలకు నీరందించాలి



ఎంఎల్ఎ కాగిత కృష్ణప్రసాద్‌కు వినతిపత్రం అందిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-బంటుమిల్లి : మండల పరిధిలోని చోరంపూడి కాల్వపై శిథిలమైన డ్రాప్ పునః నిర్మాణం చేయాలని రైతు సంఘం ఆధ్వర్యంలో పెడన ఎంఎల్ఎ కాగిన కృష్ణప్రసాద్‌కు వినతిపత్రం నాయకులు ఆదివారం అందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ చోరంపూడి కాలువ పరిధిలో సుమారు 2400 ఎకరాలు ఉన్నాయని, గతంలోని ములపర్రు దళితవాడ గ్రామం సమీపంలో డ్రాప్ ఏర్పాటు చేశారన్నారు. ఆ డ్రాప్ గత కొన్ని సంవత్సరాల క్రితం శిథిలమైందని, దీంతొ రైతులు కాలువ ద్వారా వచ్చే సాగునీటిని పెట్టుకోవడానికి గత్యంతరం లేని పరిస్థితుల్లో అడ్డాలు వేసుకుని పొలాలకు నీరు పెట్టుకుంటున్నారన్నారు. శిథిలమైన డ్రాప్ స్థానంలో ఈ సంవత్సరం కాలువకు నీరు వదలకు ముందే సదరు నిర్మాణం ఏర్పాటుచేయించి, ఎగువ భాగములో ఉన్న రైతాంగాన్ని, వరి పొలాలను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు గౌరి శెట్టి నాగేశ్వరావు, కైలా రామాంజ నేయులు, వెంకటేశ్వరావు, గౌరిశెట్టి నారాయణ, సుంకర నాగమల్లేశ్వరరావు, గౌరిశెట్టి దినేష్‌బాబు, గౌరి శెట్టి బాబురావు, జేజి బాబు , లంకదాసుల అజయ్ ఘోష్ ,గౌరిశెట్టి మారియ్య తదితరులు పాల్గొన్నారు.

నాచుగుంట సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి-అవనిగడ్డ : నాగాలంక మండలం ఎదురు మొండి దీవుల్లోని నాచుగుంట గ్రామ సమస్యల పరిష్కారానికి కషి చేస్తామని ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ హామీ ఇచ్చారు. ఆదివారం నాచుగుంట గ్రామాన్ని బుద్ధ ప్రసాద్ సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సైతం నాగబాబు ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు గ్రామస్తులు బుద్ధ ప్రసాద్ తో పాటు ఆయన తనయులు మండలి వెంకట్రావు ఆత్మీయంగా సత్కరించారు. ఈ సందర్భంగా బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ గ్రామ సమస్యలపై తనకు అవగాహన ఉందని ఎదురు మొండి నాచుగుంట రోడ్డు నిర్మాణానికి కషి చేస్తానన్నారు. రొయ్యల చెరువుల దిగునవన్న 300 ఎకరాల మాగాన్ని భూములు రైతులు ఎదుర్కొంటున్న ఉప్పునీటి ముంపు సమస్యపై చర్చించారు.కార్యక్రమంలో సైకం దేవదాస్ నాగరాజు గ్రామస్తులు పాల్గొన్నారు.



బుద్ధ ప్రసాద్, ఆయన తనయుడు వెంకట్రామ్‌లను సత్కరిస్తున్న గ్రామస్తులు

265 మందికి ఉచిత కంటి పరీక్షలు

ప్రజాశక్తి-అవనిగడ్డ : అందత్వ నివారణకు స్వచ్ఛంద సంస్థల కషి అభినందనీయమని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ తనయుడు నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్ రామ్ తెలిపారు. ఆదివారం నాగాయలంక మారుతి విద్యా నికేతన్ స్కూల్లో సుదర్శి మానవతా సేవా సంస్థ ఆధ్వర్యంలో మండ సీతారామయ్య ట్రస్ట్(మద్రిపాలెం) వారి ఆర్థిక సహకారంతో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన వెంకట్ రామ్ శిబిరాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతంలో నేత్రదాన కార్యక్రమాలను విశేషంగా ప్రోత్సహిస్తున్న సుదర్శన్ మానవతా సేవా సంస్థ నిర్వాహకులు తలసిల రవి శేఖర్ కనిగంటి నారాయణ స్పూర్తి ప్రదాతలుగా నిలుస్తున్నారన్నారు. ఈ శిబిరంలో పెద్దకాకాని శంకర కంటి ఆసుపత్రి వైద్యులు డాక్టర్ యోగిత డాక్టర్ చింతన సిబ్బంది తరలివచ్చి 265 మందికి కంటి పరీక్షలు నిర్వహించి 214 మందిని కంటి ఆపరేషన్లకు ఎంపిక చేశారు. ఎంపికై న వారిని ప్రత్యేక బస్సులు పెద్దకాకానికి మంగళవారం గురువారం తరలించి ఆపరేషన్లు చేయిస్తామని నిర్వాహకులు తెలిపారు. ప్రముఖ జర్నలిస్ట్ సింహాద్రి కష్ణ ప్రసాద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బాబు మాస్టారు, క్యాంప్ ఇన్చార్జి నాగబాబు, తలసిల స్వర్ణలత, భోగాది శివ విష్ణువర్ధన్, బండ్రెడ్డి హరి, పాల్గొన్నారు.

రాజకీయాల్లో రోశయ్యకు విశిష్ట స్థానం

- అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్

ప్రజాశక్తి-అవనిగడ్డ : రాష్ట్ర రాజకీయరంగ చరిత్రలో కొణిజేటి రోశయ్య స్థానం విశిష్టమని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ కొనియాడారు. ఆదివారం అవనిగడ్డలోని ఫైర్ స్టేషన్ సమీపంలో ఆర్యవైశ్య సంఘాల ఆధ్వర్యంలో గాంధీ పొట్టి శ్రీరాములు విగ్రహాల సరసన రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి తమిళనాడు మాజీ గవర్నర్ కొనిజేటి రోశయ్య విగ్రహాన్ని బుద్ధ ప్రసాద్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ రోశయ్య స్వయంకషితో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ ను చక్కబెట్టిన గొప్ప ఆర్థిక మంత్రి గా ఖ్యాతి పొందారన్నారు. ఆర్థిక మంత్రిగా 16 సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన ఏనాడు ఓవర్ డ్రాఫ్ట్ కి వెళ్ళని ఏకైక నాయకుడు రోశయ్యని తెలిపారుజ అధికార పక్షంలో ఉన్న ప్రతిపక్షంలో ఉన్న ఉత్తమ పార్లమెంటేరియన్ గా రోశయ్య గుర్తింపు పొందారని తెలిపారుజ ఆయన జీవితం యువ ఎమ్మెల్యేలకు అధ్యయన గ్రంథం అన్నారుజ రాష్ట్రంలో కొణిజేటి రోశయ్య స్మృతి చిహ్నం ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నన్నయ్య యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ ముత్యాల నాయుడు మాట్లా డుతూ రోశయ్య అంటే తెలుగుతనానికి నిలువెత్తు నిదర్శనం అన్నారు. ఆయన వాక్చాతుర్యం అధికార ప్రతిపక్షాలను సైతం మంత్రముగ్ధుల్ని చేసేదని ఎటువంటి సమస్యనైనా తేలికగా పరిష్కరించగలిగే చాతుర్యం ఉన్న నాయకులు రోశయ్యని ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని నేటి రాజకీయ నాయకులు ప్రవర్తించాలని సూచించారు. ఆర్యవైశ్య సంఘం నాయకులు విగ్రహ నిర్మాణ కమిటీ కన్వీనర్ ఘంటసాల రాజమోహన్రావు(కన్నయ్య) అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రోశయ్య వ్యక్తిగత కార్యదర్శి ఉమ్మారెడ్డి రామారావు నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రాం, కొనిజేటి రమేష్ ఆర్యవైశ్య సంఘం కార్యనిర్వాహక అధ్యక్షులు ఆర్యవైశ్య సంఘం నాయకులు వరదహార గోపాల్, కోడూరు సత్యనారాయణ, బూరగడ్డ హరినాథ్‌తో పాటు పలువురు ఆర్యవైశ్య సంఘాల నాయకులు పాల్గొన్నారు



రోశయ్య విగ్రహాన్ని ఆవిష్కరించిన బుద్ధ ప్రసాద్, ఆర్యవైశ్య సంఘాల నాయకులు



ఉద్యోగుల సమస్యల్ని పరిష్కరించాలి

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగుల ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారానికి నూతన ప్రభుత్వం చొరవ చూపాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం కృష్ణా జిల్లా శాఖ అధ్యక్షులు పి.రాము విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం కష్ణా జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆది వారం జిల్లా, తాలూకా యూనిట్ ల ఈసీ సమావేశం కష్ణా జిల్లా సంఘ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా అద్యక్షులు రాము మాట్లాడుతూ ఉద్యోగస్తులకు దీర్ఘకాలికంగా పేరుకుపోయిన ఏపీ జి ఎల్ ఐ, జిపిఎఫ్ లోన్స్ లకు సంబం ధించిన బకాయిల చెల్లింపులకు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే అన్ని శాఖల్లోని ఉద్యోగులకు రావలసిన పదోన్నతుల ప్రక్రియ వెంటనే చేపట్టాలన్నారు. అలాగే ఇటీవల జరిగిన ఎన్నికలలో ఉద్యోగస్తులకు రావలసిన ఎలక్షన్ రెమ్యూనరేషన్ బకాయలు వెంటనే చెల్లించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి తోట వరప్రసాద్, కోశాధికారి డి సురేష్ నాయక్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్ రాంబాబు ,వైస్ ప్రెసిడెంట్లు సాయిరాం నాయక్, బ్రహ్మానంద బాబు, శివరామకష్ణ, మహేష్ ,సూరిబాబు, జాయింట్ సెక్రటరీలు సత్యనారాయణ పాల్గొన్నారు.

క్రీడా మైదానం అభివృద్ధికి సహకారం అందించాలి

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం బాలుర ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణం వాకర్స్ అసోసియేషన్ తొలి కార్యవర్గ సమావేశం ఆదివారం అధ్యక్షులు కే. వి.ఆర్. కిషోర్ అధ్యక్షతన జరిగింది. క్రీడా మైదానంలో మరింత అభివద్ధికి ట్రాక్ నూతనంగా ఏర్పాటు, ఓపెన్ జిమ్ కు రక్షణ వలయం, ప్లాట్ ఫారం ఏర్పాటుకు దాతల సహకారం అందించాలని కే.వి.ఆర్ కిషోర్ కోరారు. ఈ కార్యక్రమం లో గౌరవ అధ్యక్షులు టి. యస్ ఆర్. కే ప్రసాద్, యమ్. డి గౌసాని, తిరివీధి వెంకయ్య, కొల్లి సత్య జగదీశ్వరరావు, ముక్కామల సుబ్బారావు,కే యన్ బాబూరావు,నిడమర్తి నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర కమర్షియల్ ట్యాక్స్ ఉద్యోగుల సమావేశం

ప్రజాశక్తి - మంగళగిరి : మంగళగిరి ఆర్టీసీ డిపో రోడ్‌లోని ఓ ఫంక్షన్ హాల్‌లో కమర్షియల్ టాక్స్ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఆదివారం జరిగింది. అనంతరం అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు వెంకటేష్‌బాబు విలేకర్లతో మాట్లాడారు. 2023లో 2.0లో భాగంగా నిబంధనలను విరుద్ధంగా సిబ్బందిని బదిలీ చేశారని, 1400 పోస్టులు రద్దు చేశారని అన్నారు. ఆయా సమస్యలపై గత ప్రభు త్వాన్ని ఎన్నిసార్లు విన్నవించుకున్నా ఫలితం దక్కలేదని, తాజా ప్రభుత్వం కమర్షియల్ టాక్స్ ఉద్యోగుల సమస్య లను పరిష్కరించాలని కోరారు. రాష్ట్ర కార్యదర్శి కె.సుధా కర్‌బాబు మాట్లాడుతూ రెసిడెన్షియల్ ఆర్డర్‌కు వ్యతిరే కంగా బదిలీలు జరిగాయని, ఉద్యోగులకు ఇబ్బందికరంగా ప్రాంతీయ కార్యాలయాలు తెచ్చారని చెప్పారు. జీఎస్టీలో వారికి ఆడిట్, వీటిసి పవర్ ఇస్తే ప్రభుత్వానికి ఎక్కువ ఆదాయం వచ్చే అవకాశం ఉందన్నారు. ఇదిలా ఉండగా సమావేశంలో 16 డివిజన్ల నుండి 100 మంది రాష్ట్ర కార్యవర్గ ప్రతినిధులు పాల్గొని అభిప్రాయాలను వ్యక్తం చేయగా వాటికనుగుణంగా తీర్మానాలను ఆమోదించారు. కోశాధికారి జిఎన్‌వి రత్నకుమార్, గుంటూరు డివిజన్ అధ్యక్షులు ఎం.నాగరాజు పాల్గొన్నారు.



ఉపకార వేతనాలు అందజేస్తున్న ప్రదీప్

విద్యార్థులకు ఉపకార వేతనం

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : పేద విద్యార్థులను ఆదుకునేందుకు స్వచ్ఛంద సంస్థలు, దాతలు ముందుకు రావాలని లయోలా కళాశాల ప్రిన్సిపాల్ ఫాదర్ కిషోర్ పిలుపునిచ్చారు. ప్రదీప్ ఫార్మ్స్ అధినేత ప్రదీప్ 70 మంది విద్యార్థులకు 5 లక్షల రూపాయలు ఉపకారవేతనాలు అందజేయడం అభినందనీయమని ప్రశంసించారు. విజయవాడ రూరల్ మండలం నున్న గ్రామంలో ప్రదీప్ ఫార్మ్స్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉపకారవేతనాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా లయోలా కళాశాల ప్రిన్సిపాల్ ఫాదర్ కిషోర్, యువ హీరోలు రామ్, హరి విచ్చేసి విద్యార్థులకు స్కాలర్ షిప్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫాదర్ కిషోర్ మాట్లాడుతూ లయోల కళాశాలలో చదివిన ప్రదీప్ కోళ్ల పెంపకం వ్యాపారాన్ని ప్రారంభించి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగడం సంతోషంగా ఉందన్నారు. ప్రదీప్ ఫార్మ్స్ ఫౌండేషన్ పేరుతో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించి ఎంతో మందికి ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. అనంతరం ప్రదీప్ ఫార్మ్స్ అధినేత ప్రదీప్ మాట్లాడుతూ పేద క్రీడాకారుల్లో ప్రతిభను వెలికితీసేందుకు వారికి క్రీడా పరికరాలు అందజేస్తున్నట్లు తెలిపారు. త్వరలో 100 మందికి పైగా విద్యార్థులకు స్కాలర్ షిప్ పంపిణీ చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించారు. తాను సంపాదించిన దానిలో 10 శాతం నిధులు పేద విద్యార్థిని విద్యార్థులకు ఉపకారవేతనాలు పంపిణీ చేయాలనే ఆలోచనతో ఈ కార్యక్రమం తలపెట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బెజవాడ మోహన్, స్పందన తదితరులు పాల్గొన్నారు.



పురస్కారం అందజేస్తున్న దృశ్యం

కలిమిశ్రీకి పురస్కారం

విజయవాడ : విజయవాడకు చెందిన నవమల్లెతీగ మాసపత్రిక సంపాదకుడు కలిమిశ్రీ దంపతులకు అందే మల్లికార్జునరావు – ఆదిలక్ష్మి స్మారక సాంస్కృతిక సేవా పురస్కారాన్ని ప్రదానం చేశారు. చీరాల సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ హాల్లో సహజ సాహితి సాహిత్య సాంస్కృతిక సేవాసంస్థ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన సాహిత్య కార్యక్రమంలో పురస్కారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సాహితీవేత్తలు బండ్ల తారకేష్, వడలి రాధాకృష్ణ, చిత్రాడి కిషోర్‌కుమార్, మంత్రి కృష్ణమోహన్, చీరాల పురప్రముఖులు అందె మురళీ వరప్రసాద్, బూసం ఉమా మహేశ్వరరావు, లేళ్ళ కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఐప్రొటెక్ట్ స్మార్ట్ టర్మ్ ప్లాన్‌పై ప్రత్యేక డిస్కౌంట్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ మహిళలకు ప్రత్యేక రాయితీని వివిధ స్కీమ్‌లలో అందిస్తున్నట్లు సంస్థ ఇన్‌ఛార్జి కె.దాస్ ఒక ప్రకటనలో తెలిపారు. అత్యధికంగా అమ్ముడవుతున్న తమ టర్మ్ ఇన్సూరెన్స్ పాలసీ ఐప్రొటెక్ట్ స్మార్ట్ కోసం చెల్లించే మొత్తం ప్రీమియంపై మహిళలకు ప్రత్యేకంగా 15 శాతం లైఫ్ టైమ్ డిస్కౌంట్‌ను అందిస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా ఉద్యోగం చేసే మహిళలకు తొలి ఏడాది ప్రీమియంపై అదనంగా 15 శాతం డిస్కౌంట్‌ను కూడా అందిస్తున్నట్లు తెలిపారు. కుటుంబ సభ్యులకు ఆర్థిక భద్రతను అందించడంలో మహిళలకు సాధికారత కల్పించేందుకు ఇది తోడ్పడుతుందని తెలిపారు.

ఆగని మట్టి మాఫియా





మట్టిని ట్రాక్టర్లతో అక్రమంగా తరలిస్తున్న దృశ్యం
పక్కన చిత్రంలో తొర్రగుడిపాడు చెరువులో ప్రొక్లెయిన్‌తో మట్టి తవ్వుతున్న దృశ్యం

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ నియోజకవర్గంలో మట్టి మాఫియా అధికార పార్టీ అండతో రెచ్చిపోతున్నారు. పగలు రేయి తేడా లేకుండా అడ్డగోలుగా మట్టి మాఫియా అక్రమ తవ్వకాలు సాగిస్తున్నారు. నందిగామ మండలం తొర్రగుడిపాడు, సోమవారం, పెద్దవరం గ్రామాల్లో అనుమతులు లేకుండా చెరువులో మట్టిని 20 అడుగుల గొయ్యి పెడుతూ ట్రాక్టర్లతో అక్రమంగా తరలిస్తున్న అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారు. అక్రమ మట్టి తవ్వకాల వల్ల భూగర్భ జలాలు అడుగంటున్నాయి. వర్షాలు వచ్చినప్పుడు వరదలు వచ్చి ప్రజలు ప్రమాదవశాత్తు వాగులు, చెరువుల్లో పడి అక్రమ తవ్వకాల వల్ల ఏర్పడిన గుంటల్లో పడి మృత్యువాత పడుతున్నారు. ప్రమాదవశాత్తు చెరువుల్లో గేదెలు కాయటానికి వెళ్లిన వ్యక్తులు అక్రమ తవ్వకాల గొయ్యిలలో పడి ప్రమాదవశాత్తు వారికి ఏమైనా జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని రైతులు ప్రశ్నిస్తున్నారు.

రహదారులు ధ్వంసం...

అక్రమ తవ్వకాలు, మట్టి తవ్వకాల వల్ల గ్రామాల్లో రహదారులు పూర్తిగా ధ్వంసం అవుతున్నాయి. సెలవు రోజుల్లో 24 గంటలు మట్టి తవ్వకాలు సాగిస్తున్నారు. ఇరిగేషన్, మైనింగ్, రెవెన్యూ, పోలీసు అధికారులు ఏమైపోయారని ప్రజలు అడుగుతున్నారు. ప్రతి గ్రామంలో అధికార పార్టీ నాయకులు అక్రమ మట్టి తవ్వకాలు సాగిస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. కంచల చెరువులో అక్రమంగా మట్టి తవ్వకాలు చేస్తూ ఇటుక బట్టిలకు అమ్ముకుని సొమ్ము చేసుకుంటున్నారు. కొంతమంది పొలాలు మెరక పేరుతో అక్రమంగా మట్టి తవ్వకాలు సాగిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమ మట్టి తవ్వకాలకు కళ్లెం వేయాలని ప్రజలు కోరుతున్నారు.

రాష్ట్రాభివృద్ధిలో ఉద్యోగుల పాత్ర కీలకం

ఎంఎల్‌ఎ బోండా ఉమామహేశ్వరరావు



బొండా ఉమాను సన్మానిస్తున్న ఎన్‌జిఒ నేతలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : రాష్ట్రాభివృద్ధిలో ఉద్యోగుల సహకారం ఎంతో అవసరమని ఐదేళ్ల కాలంలో ప్రభుత్వ ఉద్యోగులు ఎదుర్కొన్న ప్రతి సమస్యను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పరిష్కరిస్తారని ప్రజలకు పారదర్శకమైన సేవలందించాలని మధ్య నియోజకవర్గ శాసనసభ్యులు బోండా ఉమామహేశ్వరరావు అన్నారు. ఎన్టీఆర్ జిల్లా ఎన్జీవో సంఘం నాయకుడు ఎ.విద్యాసాగర్ జిల్లా నగర కార్యవర్గ సభ్యులతో కలిసి ఇటీవల జరిగిన ఎన్నికల్లో విజయం సాధించిన బోండా ఉమామహేశ్వరరావును ఆదివారం ఆయన స్వగృహంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బోండా ఉమా మాట్లాడుతూ ఐదేళ్లలో ఉద్యోగులు ఆర్థికంగా, మానసికంగా ఎంతో ఆవేదన చెందిన విషయం ముఖ్యమంత్రి గుర్తించారన్నారు. ఉద్యోగుల సమస్యలపై అతి త్వరలోనే సంఘ నాయకులతో సమావేశం ఏర్పాటు చేస్తామని ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఇప్పటికే ప్రకటించిన విషయం సంఘ నాయకులకు వివరించారు. ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు ఎ.విద్యాసాగర్ మాట్లాడుతూ ఈ ప్రభుత్వ విజయంలో ఉద్యోగులు కీలకపాత్ర పోషించారన్నారు. కార్యక్రమంలో జిల్లా నగర కార్యవర్గ సభ్యులు పి.రమేష్, డి.విశ్వనాథ్, సి.వి.ఆర్.ప్రసాద్, నజీరుద్దీన్, పి.రాజశేఖర్, కె.మధుసూదన్ రావు, శ్రీనివాసరావు, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘ రాష్ట్ర సహాధ్యక్షులు సాయిరాం, మాజీ నాయకులు సత్యనారాయణ రెడ్డి, నాగార్జున, తదితరులు ఉన్నారు.



జనార్థన్‌ను సత్కరిస్తున్న దృశ్యం

జనార్థన్‌కు సత్కారం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఆంధ్రప్రదేశ్ పురోహిత బ్రాహ్మణ సమాఖ్య అధ్యక్షులు యామిజాల నరసింహమూర్తి ఆధ్వర్యంలో నగరంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. నగర ప్రముఖులు టిడి జనార్థన్‌ను మహాసభలో సత్కరించారు. ఈ సమావేశంలో వేద పండితులు, అర్చకులు, బ్రాహ్మణులు, పురోహితులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జనరంజక పరిపాలన అందించాలని, విద్య, వైద్యం ఉపాధి ప్రజలందరికీ అందించాలని కోరుతూ లక్ష్మీ గణపతి, చండీ, రుద్ర, సుదర్శన హోమాలను నిర్వహించారు. అనంతరం పురోహిత స్మార్త విద్వత్ మహాసభ పొదిల నారాయణమూర్తి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి అతిథులుగా సత్యవాడ దుర్గాప్రసాద్, రామరాజు, యణమంద్ర, సురేష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం వేద పండితులను ఘనంగా సత్కరించారు.

సమస్యలపై మంత్రికి వినతి



వినతిపత్రం అందజేస్తున్న సుధీర్‌బాబు

ప్రజాశక్తి - పెనుగంచిప్రోలు : జగ్గయ్యపేట పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు పెనుగంచిప్రోలు మాజీ సర్పంచ్ జిల్లేపల్లి సుధీర్ బాబు పలు సమస్యలపై వినతి పత్రం అందజేశారు. పెనుగంచిప్రోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ల్యాబ్ టెక్నీషియన్ లేక పేద ప్రజలు ఇబ్బందులు గురవుతున్నారు. వెంటనే ల్యాబ్ టెక్నీషియన్ నియమించాలని వినతిపత్రంలో కోరారు. పెనుగంచిప్రోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంగా తీర్చిదిద్దాలని కోరారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో 30 పడకల ఆసుపత్రికి ప్రతిపాదనలు పంపారని, వైసిపి ప్రభుత్వం అమలు చేయలేదని, ఇప్పటికైనా 30 పడకల ఆస్పత్రిగా అభివృద్ధి చేయాలని వినతిపత్రంలో కోరారు.

దుర్గమ్మను దర్శించుకున్న ప్రముఖులు



సిఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ దంపతులకు చిత్రపటం అందజేస్తున్న ఇఒ రామారావు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దుర్గమ్మను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన సభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు కుటుంబ సభ్యుల, తాటికొండ శాసనసభ్యులు తెనాలి శ్రవణ్ కుమార్ ఆదివారం ఆలయానికి విచ్చేశారు. కర్ణాటక రాష్ట్ర హై కోర్టు న్యాయమూర్తి జస్టిస్ వి.శశానంద విచ్చేశారు. ఆలయ కార్యనిర్వాహణాధికారి కె.ఎస్ రామారావు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి దర్శనం కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ నీరబ్ కుమార్ ప్రసాద్ కుటుంబసభ్యులతో ఆలయానికి విచ్చేశారు. వీరికి ఆలయ కార్యనిర్వహణాధికారి కె.ఎస్ రామారావు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి దర్శనం కల్పించారు. దర్శనానంతరం వీరికి ఆలయ వేదపండితులు వేదాశీర్వచనం చేయగా ఆలయ ఇఒ శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, అమ్మవారి చిత్రపటం అందజేశారు.



అయ్యన్నపాత్రుడు దంపతులకు చిత్రపటం అందజేస్తూ

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.